ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 72 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప మంగళవారం 18 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 72 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA TUE 18 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# సౌదీ రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి


మృతులంతా హైదరాబాదీలేనని హజ్ కమిటీ ప్రకటన



- సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతి
- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉన్నారని అధికారిక ప్రకటన
- ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా బస్సు, ట్యాంకర్ ఢీ
- మృతుల సంఖ్యను ధృవీకరించిన తెలంగాణ హజ్ కమిటీ
- హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన కుటుంబంలో తీరని శోకం

వివరాలు 2లో..

## సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి



- సౌదీ అరేబియాలో ఉమ్రా యాత్రికుల బస్సు ప్రమాదం
- మృతుల్లో అత్యధికులు తెలంగాణ వాసులుగా వెల్లడి
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- మాజీ సీఎం జగన్, మంత్రి లోకేశ్, షర్మిల సంతాపం
- మృతదేహాలను రప్పించాలని కేంద్రానికి షర్మిల విజ్ఞప్తి

## ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ'- పీఎం కిసాన్ నిధుల జమ

- రైతుల ఖాతాల్లోకి రెండో విడతగా రూ.7 వేలు జమ
- కమలాపురంలో సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటన
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఈనెల 19న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల జమకు రంగం సిద్ధం అయ్యింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరకి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి అని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల

వివరాలు 2లో..

## 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి

ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అధికారిక సందేశం



- ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- అతని చేతే వెబ్‌సైట్లను మూయించిన హైదరాబాద్ పోలీసులు
- దేశంలో సేవలు శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెబ్‌సైట్‌లో సందేశం
- భార్య ఇచ్చిన సమాచారంతో కూకట్‌పల్లిలో పట్టుబడ్డ నిందితుడు
- కరీబియన్ దీవుల నుంచి పైరసీ దందా నిర్వహణ

**పెన్ పవర్ డెస్క్:**తెలుగు సినీ పరిశ్రమకు కొంకరాని కొయ్యగా మారిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' తన సేవలను శాశ్వతంగా నిలిపి వేసింది. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేయగా, "మీరు ఇటీవల మా గురించి విని ఉండవచ్చు లేదా

వివరాలు 2లో..

## షేక్ హసీనాకు మరణశిక్ష... ట్రైబ్యునల్ సంచలన తీర్పు

- షేక్ హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలు
- షేక్ హసీనాను దోషిగా తేల్చిన అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్
- మరణ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన ట్రైబ్యునల్



**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్‌లో గత సంవత్సరం జరిగిన అల్లర్ల కేసులో దోషిగా తేలిన మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పును వెలువరించింది.

వివరాలు 2లో..



## సంచలన ఆదేశాలు ఇవ్వలేం

ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమన్న సుప్రీంకోర్టు
- రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు నిరాకరణ
- పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచీ తరచూ 300 నుంచి 400 దాటుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమని పేర్కొంది.

వివరాలు 2లో..

## దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

- టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి
- ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ
- వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు

వివరాలు 2లో..



## 'ఐబొమ్మ' రవి వద్ద 50 లక్షల మంది డేటా ఉంది.. రూ. 20 కోట్లు సంపాదించాడు

- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించినట్లు వెల్లడి
- పైరసీ ముసుగులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినట్లు గుర్తింపు



**పెన్ పవర్ డెస్క్:**తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టం కలిగిస్తున్న ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ కేసులో ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ కేసులో ఆయన విస్తుపోయే నిజాలను మీడియా ముందుంచారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చిరంజీవి, నాగార్జున, దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్ రాజు తదితరులు సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఐబొమ్మ నిర్వాహకుడిని పట్టుకున్నందుకు

వివరాలు 2లో..

## బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

వైసీపీకి ఎమ్మెల్యే మాస్ వార్నింగ్

- హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తల దాడి
- బాలకృష్ణపై వైసీపీ నేతల వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారన్న ఎమ్మెస్ రాజు



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీకి శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తన అభిమాన నటుడు, హిందూ పురం

వివరాలు 2లో..

## ఉగ్రవాదులకు మద్దతు కొనసాగిస్తే.. తీవ్ర పరిణామాలు

పాక్‌కు ద్వివేదీ హెచ్చరిక



- ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగించవద్దని హెచ్చరిక
- ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని స్పష్టీకరణ
- అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వి వేది తీవ్ర హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులను, వా రి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణి

వివరాలు 2లో..




# వైసీపీ చూస్తోంది.. జనసేన దూసుకుపోతోంది.. !

ఏపీ ప్రతిపక్షం(ప్రధాన కాదు) వైసీపీ ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతోందా? అనే విషయాలను ఆసక్తిగా పరిశీ లిస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీల్లో తప్పులను వెతికేందుకు మాత్రమే వైసీపీ పరిమితం అవుతోందన్న చర్చ కూడా సాగుతోంది. కానీ.. అవే కూటమి పార్టీలు వడివడిగా ముందుకు సాగుతున్నాయి. ఎవరి పని వారు చేసుకుంటున్నారు. ఎవరి శాఖలను వారు ముందుకు నడిపిస్తున్నారు. మధ్యంలో చిన్న చిన్న అవాంతరాలు వచ్చినా.. సర్దుకు పోతున్నారు.కానీ, ఇదేసమయంలో వైసీపీ మాత్రం పని వదిలేసి పరిశీలనకే పరిమితం అయిందన్న వాదన వినిపిస్తోం ది. మరీ ముఖ్యంగా కూటమి కట్టేందుకు, దానిని ముందుకునడిపించేందుకు కీలకంగా వ్యవహరించిన జ నసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం చేస్తున్నారా? అని వైసీపీ మరింత ఎక్కువగా పరిశీ లన చేస్తోంది. ఈ పరిణామాలు.. జనసేనపై కంటే కూడా.. వైసీపీ పైనే ఎక్కువగా ప్రభావం చూపుతున్నా యి. ఎందుకంటే.. చూస్తూ కూర్చుంటే అక్కడే ఉండిపోతాం.. చేస్తూ ఉంటే ముందుకుసాగుతాం అనే సామెత గుర్తుంది కదా!.

అలానే.. వైసీపీ ఎక్కడి గొంగళి అక్కడే ఉంది. కానీ.. జనసేన మాత్రం గిరిజన ప్రాబల్య నియోజకవర్గాల్లో జెండా పాతేస్తోంది. ఇది వైసీపీకి అత్యంత ప్రమాదకరమైన సంకేతం. ఎందుకంటే.. ఇప్పటి వరకు వరకు పార్టీ ఓడినా గెలిచినా.. గిరిజనులు జగన్ వెంటే ఉన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. దీనిని పసిగట్టినా.. జనసేన దూకుడుగా ఉందన్న విషయం తెలిసినా.. వైసీపీ ఎక్కడా ఉలకడం లేదు. పలకడం కూడా లేదు.ఇక, మరో కీలక విషయం.. గ్రామీణ ప్రాంతాల్లోనూ జనసేన దూకుడు పెంచింది. ఇది కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా వైసీపీని ఇరుకున పడేసే వ్యవహారమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు టీడీపీ-వైసీపీ బలంగా ఉన్నాయి. ఇప్పుడు వైసీపీ ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకొనేలా జనసేన కూడా వ్యూహాత్మక రాజకీయాలు చేస్తోంది. ఈ పరిణామాలతో గ్రామీణ ప్రాంతంలో జనసేనవికాసం మరో మెట్టు దూరంలోనే ఉందన్న చర్చ పార్టీలో వినిపిస్తోంది. అయినా.. వైసీపీలో కదలిక లేదు. ఆ పార్టీ చూస్తూ కూర్చుంటే.. జనసేన మాత్రం చేసుకుంటూ పోతుండడం గమనార్హం.

# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు రాజకీయ కుట్రలకు, దోపిడీకి పాల్పడటం భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. టీటీడీ పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆవేదనకు గురిచేసిందన్నారు. 2023 ఏప్రిల్ 29న నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారని, అయితే ఇంత భారీ దోపిడీకి సాధారణ సెక్షన్లు నమోదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దోపిడీ ముఠా పనిలా ఈ వ్యవహారం నడిచిందన్నారు.ఈ కేసు దర్యాప్తు తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని పార్థసారథి అన్నారు. కేసు పెట్టిన నెల రోజుల్లోపే, అంటే మే 31న ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, ఆ మరుసటి రోజే (జూన్ 1న) ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ మెమో దాఖలు చేయడం వెనుక ఎవరి ఒత్తిడి ఉందో తేలాలన్నారు. రూ.100 కోట్ల దోపిడీకి బదులుగా నిందితుడు రూ.14.5 కోట్ల ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లు చూపించి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీకి అంగీకరించినట్లు విజిలెన్స్ నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి వెనుక పెద్ద కుట్ర ఉందని పార్థసారథి అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటుగా చిత్రీకరించినట్లే, సతీష్ కుమార్ మరణాన్ని కూడా ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సతీష్ సోదరుడు ఇది హత్యేనని చెబుతున్నా, పోలీసుల కంటే ముందే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆత్మహత్యగా ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాజీ వ్యవహారం కూడా భూమన ఛైర్మన్ అయిన నెల రోజుల్లోనే జరగడంపై లోతైన దర్యాప్తు అవసరమన్నారు.గతంలో పరిటాల రవి, వివేకానంద రెడ్డి హత్య కేసుల్లో సాక్షులు చనిపోయినట్లే, ఈ కేసులోనూ సాక్షులను లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైసీపీ నేతలు, ఇప్పుడు ఈ కేసులో సీబీఐ విచారణ కోరడం వాస్తవాలను నీరుగార్చే ప్రయత్నమేనని విమర్శించారు. గత ప్రభుత్వానికి తిరుమల శ్రీవారిపై భక్తి, గౌరవం లేవని, పవిత్ర క్షేత్రాన్ని దోచుకోవడానికి ఒక అవకాశంగా మాత్రమే చూశారని పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో దోషులు ఎంతటి వారైనా సరే, వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు.

# సౌదీ రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి...

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ వాసులు మరణించినట్లు తెలంగాణ హజ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లిన వీరి ప్రయాణం విషాదాంతంగా ముగిసింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉండటం అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. ఈ దుర్ఘటనతో హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా మృతుల కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంది.

**ప్రమాదం జరిగిందిలా...!**

సోమవారం తెల్లవారుజామున మక్కాలో ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, మదీనా నగరానికి బస్సులో బయలుదేరారు. మదీనా నగరానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండగా, వీరు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఓ డీజిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ భయానక ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 45 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని హజ్ కమిటీ అధికారులు తమ ప్రకటనలో వివరించారు.

**ఒకే కుటుంబంలో తీరని శోకం**

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో 18 మంది హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం ఈ విషాద తీవ్రతను రెట్టింపు చేసింది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన నజీరుద్దీన్, తన కుటుంబ సభ్యులందరితో కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యాత్రకు వెళ్లారు. మక్కాలో ప్రార్థనలు ముగించుకుని మదీనాకు వెళ్లే మార్గమధ్యంలో వారి కుటుంబంపై విధి ఇలా పగబట్టింది. ఒకేసారి కుటుంబంలోని 18 మందిని కోల్పోవడంతో వారి బంధువులు, స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**అధికారుల స్పందన, దర్యాప్తు**

ఈ యాత్రను హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీలు నవంబర్ 9వ తేదీన ఏర్పాటు చేశాయి. ప్రమాద వార్త తెలియగానే సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. సౌదీ అధికారులు ఈ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను వీలైనంత త్వరగా హైదరాబాద్‌కు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకే నగరం నుంచి, ముఖ్యంగా ఒకే కుటుంబం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం హైదరాబాద్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు కావడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "సౌదీలో జరిగిన ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని జగన్ పోస్ట్ చేశారు.

అదేవిధంగా మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

# ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ'- పీఎం కిసాన్ నిధుల జమ

- మొదటి పేజీ తరువాయి

జేడీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు పలు సూచనలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**ఈనెల 19న రైతు ఖాతాలో నగదు జమ**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలి అ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైఎస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు... ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. %చీజాూ%లో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. ఆర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

**రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్‌లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రి అచ్చెన్నాయుడుకి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ' సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి' అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**అర్హత కలిగిన రైతులకు పథకం అమలు**

తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# ఉగ్రవాదులకు మద్దతు కొనసాగిస్తే.. తీవ్ర పరిణామాలు

- మొదటి పేజీ తరువాయి

స్తుందని.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాద ముఠాలను ఎగదోయడం మానుకోకుంటే ఆ దేశ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని.. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని జనరల్ ద్వివేది అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని.. రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాక్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం బ్లాక్‌మెయిళ్లకు భయపడే స్థితిలో భారత్ లేదని.. శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఒక్కతాటిపై పని చేస్తున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇంతకు ముందుతో పోల్చితే పొరుగు దేశమైన చైనాతో భారత్ సంబంధాలు బలపడుతున్నాయని ద్వివేది పేర్కొన్నారు. సరిహద్దుల నిర్వహణపై తాజాగా ఇరుదేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగినట్లు తెలిపారు. సైనిక, దౌత్య మార్గాల్లో లోతైన చర్చలు జరిపేందుకు.. భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత పరిస్థితులు కొనసాగించేందుకు ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే బాలకృష్ణ జోలికి వస్తే చర్మం ఒలిచేస్తామంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను బాలయ్య అభిమానిగా ఈ హెచ్చరిక చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.హిందూపురంలో బాలకృష్ణపై కొందరు వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఈ వివాదం మొదలైందని రాజు పేర్కొన్నారు. "హిందూపురంలో కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారు. దీంతో ఆవేశానికి లోనైన మా కార్యకర్తలు వైసీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇది మీకు, మీ అధినేతకు కూడా మా హెచ్చరిక" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, హిందూపురంలోని వైసీపీ కార్యాలయంతో పాటు, పార్టీ ఇన్చార్జ్ దీపిక రెడ్డి భర్త కార్యాలయంపై కూడా టీడీపీ కార్యకర్తలు దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి

- మొదటి పేజీ తరువాయి

మొదటి నుండి మాకు నమ్మకమైన అభిమానిగా ఉండవచ్చు. ఏదేమైనా, మీ దేశంలో మా సేవలు శాశ్వతంగా నిలిపివేయబడ్డాయని చెప్పడానికి మేము చింతిస్తున్నాము. నిరాశకు మేము క్షమాపణలు కోరుతున్నాము" అనే సందేశం కనిపిస్తోంది. ఈ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని ఇటీవల హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి, కరీబియన్ దీవులలో నివసిస్తూ ఐబొమ్మ, బప్పం టీవీ వంటి పైరసీ వెబ్‌సైట్లను నిర్వహిస్తున్నాడు. కొత్త సినిమాల మాస్టర్ ప్రింట్లను దొంగిలించి వాటిని అప్‌లోడ్ చేయడం ద్వారా భారీగా డబ్బు సంపాదించాడు. అయితే, తన భార్యతో విడాకుల ప్రక్రియ కోసం భారత్‌కు వచ్చినప్పుడు ఆమె ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. కూకట్‌పల్లిలోని అతని నివాసంలో రవిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం, పోలీసులు రవి చేతే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను పూర్తిగా మూసివేయించారు. ఈ పైరసీ దందా ద్వారా సంపాదించిన డబ్బుతో రవి హైదరాబాద్‌లో సుమారు రూ. 3 కోట్ల విలువైన ఇల్లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తాజా పరిణామంతో ఈ రెండు వెబ్‌సైట్లు ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయాయి.

# షేక్ హసీనాకు మరణశిక్ష... ట్రైబ్యునల్ సంచలన తీర్పు

- మొదటి పేజీ తరువాయి

మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల నేపథ్యంలో ఆమెపై పలు కేసులు నమోదయ్యాయి. వాదనలు విన్న ట్రైబ్యునల్ ఆమెను దోషిగా తేల్చింది. అనంతరం ఆమెకు మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. గత సంవత్సరం రిజర్వేషన్ల కోసం జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి అవామీ లీగ్ గద్దె దిగడానికి కారణమైంది. ఆందోళనకారుల బారి నుంచి తప్పించుకోవడానికి షేక్ హసీనా ప్రత్యేక విమానంలో భారత్‌కు వచ్చారు. ఏడాదికి పైగా ఆమె ఢిల్లీలోని గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచుకుంటున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది. తనపై జరిగిన సుదీర్ఘ విచారణను ఇటీవల షేక్ హసీనా న్యాయశాస్త్రంలో ఒక జోక్‌గా అభివర్ణించారు. షేక్ హసీనా పాలన ముగిసి, తాత్కాలిక యూనస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో రాజకీయ గందరగోళం నెలకొంది. 2026 ఫిబ్రవరిలో సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉన్న తరుణంలో రాజకీయంగా అస్థిరత నెలకొంది.

# 'ఐబొమ్మ' రవి వద్ద 50 లక్షల మంది డేటా ఉంది.. రూ. 20 కోట్లు సంపాదించాడు

- మొదటి పేజీ తరువాయి

సైబర్ క్రైమ్ పోలీసులను వారు అభినందించారు.ఈ భేటీ అనంతరం సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. పైరసీ దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని ఎట్టకేలకు అరెస్ట్ చేశాం. బాలీవుడ్, టాలీవుడ్‌కు చెందిన వేలాది సినిమాలను ఇతను పైరసీ చేశాడు. పైరసీ ద్వారా సుమారు రూ.20 కోట్లు సంపాదించినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.3 కోట్లు స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు.రవి వద్ద సుమారు 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఉందని, ఈ డేటాను దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉందని సజ్జనార్ హెచ్చరించారు. పైరసీ వెబ్‌సైట్ల ముసుగులో బెట్టింగ్ యాప్‌లను కూడా ప్రమోట్ చేశారని, దీనివల్ల ఎంతో మంది యువకులు ప్రాణాలు తీసుకుని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని అన్నారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే మరోదాన్ని సృష్టిస్తూ.. రవి మొత్తం 65 మిర్రర్ వెబ్‌సైట్లను నడిపినట్లు గుర్తించారు.ఇమ్మడి రవికి ముందు నుంచే నేర చరిత్ర ఉందని, మహారాష్ట్రలో ప్రహ్లాద్ పేరుతో నకిలీ డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ సృష్టించాడని సజ్జనార్ తెలిపారు. కరేబియన్ దీవుల్లో పౌరసత్వం కూడా తీసుకున్నాడని, అమెరికా, నెదర్లాండ్స్‌లో సర్వర్లు ఏర్పాటు చేసి ఈ పైరసీ సామ్రాజ్యాన్ని నడిపాడని వివరించారు. ఈ కేసులో గతంలోనే దుద్దెల శివరాజ్, ప్రశాంత్ అనే ఇద్దరిని అరెస్ట్ చేశామని, రవిపై ఐటీ, కాపీరైట్ చట్టాల కింద మొత్తం 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# సంచలన ఆదేశాలు ఇవ్వలేం

- మొదటి పేజీ తరువాయి

కాలుష్యం నేపథ్యంలో రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని స్పష్టం చేసింది.ఢిల్లీలో వేగంగా పెరుగుతున్న కాలుష్య సమస్యను అరికట్టేందుకు నిర్మాణాలపై నిషేధం విధించడం వంటి సంచలన ఆదేశాలు ఇచ్చేందుకు సుముఖంగా లేమని ఈ సందర్భంగా కోర్టు స్పష్టం చేసింది. ఈ కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంగా నవంబర్ 19లోగా ఒక ప్రణాళికతో రావాలని కేంద్రాన్ని ఆదేశించింది. తాత్కాలిక పరిష్కారాలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని, దీర్ఘకాలిక పరిష్కారాలను రూపొందించాలని సూచించింది.

## చిన్నశేష వాహనంపై పరమ వాసుదేవుడు అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారి అభయం





**తిరుపతి పెన్ పవర్ నవంబర్ 17 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల మొదటిరోజైన సోమవారం రాత్రి శ్రీ పద్మావతి అమ్మవారు పరమ వాసుదేవుడు అలంకారంలో చిన్నశేష వాహనంపై అభయమిచ్చారు. మొదటి వాహనం చిన్నశేషుడు. చిన్నశేష వాహనంపై అమ్మవారుజీవకోటిని ఉద్ధరించే లోకమాతగా దర్శనమిస్తారు. శేషభూతమైన ఈ ప్రపంచం సిరులతల్లి రక్షణలో సుఖాన్ని పొందుతోంది. ఈ వాహనంపై అమ్మవారి దర్శనం వల్ల యోగసిద్ధి చేకూరుతుందని భక్తుల విశ్వాసం. వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీ బాబుస్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా




# రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

### – మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిత్తూరు, పెన్ పవర్ నవంబర్ 17 :** మామిడి రైతులను ఆదుకోండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందుజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారి అధ్యక్షతనమామిడి పండ్ల పరిశ్రమల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, మామిడి పండ్ల పరిశ్రమల యజమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నాడని తెలిపారుకేజి.మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లా మామిడి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ మేర 183 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగింది తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో పరిస్థితులను వ్యవసాయ శాఖ మంత్రి పర్యవేక్షించగా, క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ రైతులతో పలు దఫాలుగా చర్చలు జరిపారన్నారు. తాను కూడా జిల్లా యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నానన్నారు. గతంలో మామిడి పంట దిగుబడి అధికంగా ఉండడంతో డిమాండ్ తగ్గి రైతులకు ఆశించిన ధర రాలేదన్నారు. ధర లేని కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధరగా రాష్ట్ర ప్రభుత్వం కేజి మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించగా, ప్రొసెసింగ్ యూనిట్లు రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు చిత్తూరు జిల్లాలోని రైతులకు 31,929 మంది రైతులకు కే.జి మామిడికి రూ.4 సబ్సిడీ చొప్పున మొత్తం రూ.146.84 కోట్లు

తరువాయి 4లో..

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి




కడప, పెన్ పవర్ నవంబర్ 17 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయం లోని సమా వేశపు మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 19 న పిఎం కిసాన్ పథకం- అన్నదాత సుఖీభవ రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నాయి.. ఈ కార్యక్రమం నకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం లో పాల్గొన నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో...మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప విమానాశ్రయం నకు చేరుకొని హెలికాప్టర్ ద్వారా పెండ్లి మర్రి కి చేరుకొని తదుపరి ముఖ్య మంత్రి గ్రోమోరు ఎరువుల దుకాణంలో రైతులతో ముఖాముఖి, అనంతరం రచ్చ బండ వద్ద దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ప్రసంగం ను వర్చువల్ విధానంలో రైతులతో కలిసి పాల్గొన్న అనంతరం రైతులతో ముఖాముఖి లో పాల్గొన నున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులుకేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్,ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ వద్ద,రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిపిఓ ను ఆదేశించారు.సుందరీకరణ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్,అర్జీల స్వీకరణ లకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారీకేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో..సి ఎం ఓ సెక్యూరిటీ డ్వామా,డి ఆర్ డి ఏ,మెప్మా పీడీ లు ఆదిశేషారెడ్డి,రాజ్యలక్ష్మి,కిరణ్ కుమార్, కడప, జమ్మలమడుగు, బద్వేలు,పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఎర్విన్, సాయి చంద్ర మోహన్,చిన్నయ్య, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు







**తిరుమల పెన్ పవర్ నవంబర్ 17 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, కంకణ భట్టార్ శ్రీ పి. శ్రీనివాసాచార్యులు, అర్చకులు శ్రీ బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శ్రీ శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి వాహన సేవలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు. ఇదిలా ఉండగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.

### శ్రీ పద్మావతి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున

# మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టువస్త్రాల సమర్పణ





**తిరుమల పెన్ పవర్ నవంబర్ 17 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు.

ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలకు భక్తుల సంఖ్య పెరుగుతోందని, అందుకు తగ్గట్టు గానే చర్యలు చేపట్టామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థం రోజున దాదాపు 50 వేలకు పైగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టీటీడీ అన్ని వసతులు కల్పించిందన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో రాష్ట్రపతి గౌరవనీయులు ద్రౌపది ముర్ము తిరుచానూరు, తిరుమలలో శ్రీ పద్మావతీ అమ్మవారిని, శ్రీవారిని దర్శించుకు నేందుకు వస్తున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజివో శ్రీ గిరిధర్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, టిటిడి ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి

### – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి






**వైయస్సార్ కడప పెన్ పవర్ నవంబర్ 17 :** జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ 2026-పొలిటికల్ పార్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తో కలసి ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 1963 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా 158 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు అందాయని తెలిపారు. రేషనలైజేషన్ తర్వాత జిల్లాలో మొత్తం 2121 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇందులో పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు కోసం 11, పోలింగ్ కేంద్రాల స్థానాల మార్పుకు 19 ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయన్నారు.

కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆయన ఆదేశించారు.

వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఈఆర్ఓలు జాన్ ఇర్విన్,చెన్నయ్య, సాయి శ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు హరుణ్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పిర్, బిజెపి నాయకులు, జీఎస్పీ నాయకులు విశ్వనాథ్, లక్ష్మణరావు, బీఎస్పీ నాయకులు గుర్రప్ప, సిపిఐ (ఎం)నాయకులు చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

### అర్జీదారులు సంతృప్తి చెందేలా

# నాణ్యమైన పరిష్కారం చూపాలి

### – జాయింట్ కలెక్టర్ అధితి సింగ్



**కడప పెన్ పవర్ నవంబర్ 17 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు

తరువాయి 4లో..

# జనవరిలో ఇస్తేమా

**నమాజ్ ఇస్తేమా కమిటీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండి ఫరూక్**



**వైయస్సార్ కడప జిల్లా నవంబర్ 17 :** వచ్చే ఏడాది జనవరి 23,24,25 తేదీల్లో కడప జిల్లాలో రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎం.డి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన నమాజ్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎం డి ఫరూక్ హాజరుకాగా కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ జిల్లా ఎస్పీ సెల్కే నచకేత్ విశ్వనాథన్ పాల్గొన్నారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇస్తే మా కార్యక్రమాన్ని ఈసారి కడప జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరిలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యవర్గ కమిటీ సభ్యులు అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ,బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చి ఏడాది జనవరి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడానికి పక్క ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు మౌలిక వసతులు కల్పనలు, వివిధ రకాల విధులు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. మా కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని కొప్పర్తి ఏపీఐఐసీ ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ, దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీ పెద్దలు హాజరుకానున్నయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కార్యవర్గ సమితీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,కడప కమిషనర్ మనోజ్ రెడ్డి,కార్య వర్గ సభ్యులు స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27 మంది సచివాలయం సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్ నవంబర్ 17 :** 27 మంది సచివాలయం సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు సోమవారం ఓ ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది జిల్లాలో మొత్తం 612 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో పనిచేయవలసిన సిబ్బంది సంఖ్య 4,477 ఉండగా, ప్రస్తుతం 4,040 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 437 మంది విధులకు హాజరు కావడం లేదని %వీూణూ%లు మరియు మున్సిపల్ కమిషనర్లు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తెలియజేశారు. ఈ 437 మందిలో 152 మంది మెడికల్ లీవ్‌లో ఉన్నారు, 251 మంది వివిధ శాఖల్లో డెప్యుటేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు, 27 మంది అనధికారిక సెలవులో ఉన్నారు. దీనిపై కలెక్టర్ గారు సమీక్ష నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సచివాలయంలోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితిలో, అనధికారికంగా సెలవులు తీసుకోవడం సరికాదని పేర్కొంటూ, వీరి పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. దీననుసరించి, అనధికారిక సెలవులో ఉన్న 27 మంది సిబ్బందిపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా, మెడికల్ లీవ్‌లో ఉన్న 152 మందిని మెడికల్ బోర్డుకు పంపించి పరీక్షలు నిర్వహించి, తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. అందువల్ల, అందరూ %వీూణూ%లు మరియు మున్సిపల్ కమిషనర్లు ప్రస్తుతం సెలవులో ఉన్న సిబ్బంది వెంటనే విధులకు హాజరుకావాలని వారికి సూచించాలని ఆదేశించబడింది. ఇందులో ఏ విధమైన ఆలస్యం జరిగినా, సంబంధిత వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు



**కడప, పెన్ పవర్ నవంబర్ 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని మరియు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చెన్నూరు లో గల డ్వాక్రా భవనము నందు “తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు” నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 రాజ్యాంగం ప్రకారం హామీ ఇవ్వబడిన మరియు గుర్తించబడిన తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణను అందిస్తుంది, ఇది రాష్ట్రంలో 22 9 2008 నుండి అమల్లోకి వస్తుంది, తమిళనాడు తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ మరియు సంక్షేమ నియమాలను కూడా రూపొందించి 31 12 2009 న నోటిఫై చేశారు. ఈ చట్టం కింద స్వీకరించిన పిటిషన్లను త్వరగా పరిష్కరించడానికి ప్రతి సబ్ డివిజన్లో రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది ఇది వృద్ధులు మరియు తల్లిదండ్రుల పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందేందుకు వీలుగా ఉంటుంది, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు నిర్వహణ అధికారులుగా మరియు సయోధ్య అధికారులుగా వ్యవహరిస్తారు, ట్రిబ్యునల్ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పిలను విచారించడానికి ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. సీనియర్ సిటిజన్ లేదా తల్లిదండ్రులు తమ సొంత సంపాదనతో లేదా తమ ఆస్తితో తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉంటే పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందడానికి చట్టంలోని సెక్షన్ 5 కింద దరఖాస్తు చేసుకునే హక్కు కలిగి ఉంటారు.

# “తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం 2007 అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు”









**కడప పెన్ పవర్ నవంబర్ 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ వారి సహకారంతో కడప నగర శివారులో గల చౌడమ్మ వృద్ధాశ్రమం నందు “తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు” నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 రాజ్యాంగం ప్రకారం హామీ ఇవ్వబడిన మరియు గుర్తించబడిన తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ, సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణను అందిస్తుంది, ఇది రాష్ట్రంలో 22 9 2008 నుండి అమల్లోకి వస్తుంది, తమిళనాడు తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజెన్ల నిర్వహణ, సంక్షేమ నియమాలను కూడా రూపొందించి 31 12 2009 న నోటిఫై చేశారు. ఈ చట్టం కింద స్వీకరించిన పిటిషన్లను త్వరగా పరిష్కరించడానికి ప్రతి సబ్ డివిజన్లో రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది ఇది వృద్ధులు మరియు తల్లిదండ్రుల పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందేందుకు వీలుగా ఉంటుంది, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు నిర్వహణ అధికారులుగా మరియు సయోధ్య అధికారులుగా వ్యవహరిస్తారు.

ట్రిబ్యునల్ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పిలను విచారించడానికి ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. సీనియర్ సిటిజన్ లేదా తల్లిదండ్రులు తమ సొంత సంపాదనతో లేదా తమ ఆస్తితో తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉంటే పిల్లలు చట్టపరమైన వారసుల నుండి భరణం మొత్తాన్ని పొందడానికి చట్టంలోని సెక్షన్ 5 కింద దరఖాస్తు చేసుకునే హక్కు కలిగి ఉంటారు. ఈ చట్టం కింద నెలవారీ బత్యం కోసం దాఖలు చేసిన దరఖాస్తులు 90 రోజులలో పరిష్కరించాలి, పిల్లలు లేదా బంధువులు ట్రిబ్యునల్ ఆదేశాలను పాటించకపోతే, ట్రిబ్యునల్ జరిమానాలు విధించవచ్చు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు ఖర్చుల కోసం ప్రతినెల బత్యం మొత్తం లేదా ఏదైనా భాగానికి శిక్ష విధించవచ్చు లేదా ఒక నెల వరకు లేదా చెల్లింపు జరిగే వరకు జైలు శిక్ష విధించవచ్చు, గరిష్ట నిరాహార భత్యం నెలకు రూ.10000/– మించకూడదు, విచారణ పెండింగ్లో ఉన్న సమయంలో ట్రిబ్యునల్ అటువంటి పిల్లలు లేదా బంధువులను సీనియర్ సిటిజన్ యొక్క తాత్కాలిక నిర్వహణ కోసం నెల వారి భత్యం అందించాలి ఆదేశించవచ్చు, సీనియర్ సిటిజెన్ల సంరక్షణ మరియు రక్షణ బాధ్యత కలిగిన వ్యక్తులు సీనియర్ సిటిజనులను విడిచి పెడితే అటువంటి వ్యక్తులకు మూడు నెలలు జైలు శిక్ష లేదా ఐదువేల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయి. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు.

కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ గారు వ్యవహరిస్తారు. గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్) పథకం 2016, నల్సా (జాగృతి – అట్టడుగు స్థాయి సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987, సెక్షన్ 7, 19, 125 నుండి 128, ఆర్టికల్ 21, 41, రాజ్యాంగ హామీలు, ప్రభుత్వ పథకాలు, ఉచిత న్యాయ సహాయము, గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ వారు అందరికీ అందుబాటులో న్యాయానికై కృషి చేస్తుంది. ఉచిత న్యాయ సహాయానికై సంప్రదించండి ఉచిత సహాయక ఫోన్ నంబర్ 15100, సీనియర్ సిటిజన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14567. అనంతరం కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు, అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ కడప వారు మరియు దర్శిని హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ కడప వారి సహకారంతో సీనియర్ సిటిజన్ లకు చేతి కర్రలను మరియు రెండు వీల్ చైర్ లను ఇవ్వడము జరిగినది. అలాగే వికసిత ఫౌండేషన్ ప్రొద్దుటూరు వారి సహకారంతో సీనియర్ సిటిజనులకు పోషక విలువలతో కూడిన ప్రోటీన్ పౌడర్ ప్యాకెట్లను అందించడం జరిగినది. అనంతరం చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ పరిసర ప్రాంతాలను, వసతి గదులను, వంటశాలను పరిశీలించడం జరిగినది. సీనియర్ సిటిజనులకు అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ శ్రీ కృష్ణ కిషోర్, ప్రెసిడెంట్ దర్శిని సొసైటీ కడప గోవిందరెడ్డి, వికసిత ఫౌండేషన్ ప్రొద్దుటూరు ఫౌండర్ శూలం లక్ష్మీదేవి, చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రతినిధులు ఇస్మాయిల్, ఎన్జీవోలు మరియు పారా లీగల్ వాలంటరీలు దొరబాబు, చిన్న గురయ్యా శ్రీనివాస్ రావు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఇప్పటివరకు 67 వేల వినతులు

**మండల స్థాయి కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలి : డిఆర్ఓ కె.మోహన్ కుమార్**





**చిత్తూరు,పెన్ పవర్ నవంబర్ 17 :** ఓపెన్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అని డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్ ఆదేశించారు. మండల స్థాయి కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, ఇతర అంశాల పై సోమవారం జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులతో డిఆర్ఓ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతి వారం మండల ప్రత్యేక అధికారులు సందర్శించాల్సిన ఒక సంస్థ (%ూాఔజ/ ౧ాఎజ%/ పాఠశాలలు/ హాస్టళ్లు/ %ూాూ=%/ సచివాలయం/ డ్రైనేజీ వ్యవస్థ ను సందర్శించాలని తెలిపారు. ప్రతి మంగళవారం సందర్శించాల్సిన సంస్థను %ూాణ%ల సమూహంలో పోస్ట్ చేస్తారన్నారు. బుధవారం లేదా గురువారం ఏదో ఒక రోజు తనిఖీ చేసి ప్రతి వారం వారి సందర్శన సమయంలో మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలంలోని అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి రిపోర్టింగ్ ప్రతి బుధవారం లేదా గురువారం మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పేర్కొన్న సంస్థను సందర్శించి, ప్రతి వారం గురువారం సాయంత్రం ముందు స్ప్రెడ్‌షీట్‌ను తయారుచేసి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని తెలిపారు. సందర్శన సమయంలో ఏవైనా లోపాలను గుర్తిస్తే, సంబంధిత మండల ప్రత్యేక అధికారి ప్రతిపాదనలను సంబంధిత జిల్లా ఎస్ సి సంక్షేమం మరియు సాధికారత అధికారి/ జిల్లా బి సి సంక్షేమం మరియు సాధికారత అధికారి/%ూజు, =ఔూ/ఖూా%) వారికి పంపాలన్నారు.ప్రతి వారం వారి సందర్శన సమయంలో మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలంలోని అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు.సంబంధిత %ూాణ% స్ప్రెడ్‌షీట్ ప్రకారం ఆర్థిక సమస్యలు/ఆర్థికేతర సమస్యలను ఏకీకృతం చేసి, ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ వారికి నివేదికను సమర్పించాలని తెలిపారు.మండల స్థాయి గ్రీవెన్స్‌ల పరిష్కారం పై దృష్టి సారించి నివేదిక సమర్పించాలన్నారు.

ఇప్పటి వరకు మన చిత్తూరు జిల్లాలో వారానికి 850, నెలకు 3263, మొత్తం మన చిత్తూరు జిల్లాలో పెండింగ్ ఉన్న అన్ని రకాల పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసెల్ సిస్టంలో మొత్తం 67 వేల వరకు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. (పిజిఆర్ఎస్) లో టాప్ టెన్ లో ఒక పది డిపార్ట్మెంట్ లు ఉన్నాయని వాటిలో మొదటిగా రెవెన్యూ, సర్వే, పోలీసు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,పంచాయతీ రాజ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సివిల్ సప్లయిస్, హౌసింగ్, డి ఈ ఓ, షర్ప్ పిడి డిఆర్ డిఏ, వారు నాణ్యమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, జిల్లా అధికారులను డి ఆర్ ఓ ఆదేశించారు.

# రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



**(3వ పేజీ తరువాయి)** రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల క్షేమాన్ని గుర్తుంచుకుని, వారి పట్ల ధాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. ప్రోత్సాహకాలు, వసతులు కల్పించి పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం శర వేగంగా ముందడుగు వేస్తున్నదన్నారు. జిల్లాలో గుజ్జు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, విద్యుత్ ఛార్జీ సమస్యలు, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన మద్దతు ధర విషయంలో నిర్ణీత సమయంను నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాల్సిందిగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంకు సూచించారు. ఎంపి మాట్లాడుతూ గుజ్జు పరిశ్రమ రైతుల ఉత్పత్తుల పై ఆధారపడి ఉందని, రైతులు సైతం పరిశ్రమల పై ఆధార పడి ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. మామిడి రైతుల ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 సబ్సిడీ ప్రకటించి. పరిశ్రమల నుండి ఎంత ధర రైతులకు మీరు చెల్లిస్తారో సమగ్ర వివరాలు, ఏ తేదీలలో చెల్లిస్తారు సమగ్రంగా వివరణ ఇవ్వాలని పల్ప్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు, ప్రభుత్వం సబ్సిడీ నాలుగు రూపాయలు మంజూరు చేసింది. గుజ్జు పరిశ్రమలు మద్దతు ధరలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదన్నారు. మద్దతు ధరలు చెల్లించడం ఇబ్బంది గా ఉన్న నేపథ్యంలో పరిశ్రమలు చెల్లించదగ్గ వీలైనంత త్వరగా ధరను జిల్లా కలెక్టర్ కుప్రతిపాదించాలన్నారు. రైతు కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ధరలు సూచించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్ ల మామిడిని జూన్, జూలై మాసాలలో రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు సమీకరించడం జరిగిందన్నారు. జూలై నెల మధ్యలో మామిడి మార్కెట్ లో ధర పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని గుజ్జు పరిశ్రమలు రైతులకు చెల్లిస్తున్న మద్దతు ధరలు తమిళనాడు కృష్ణగిరిలో చెల్లిస్తున్న దానికంటే తక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. మద్దతు ధర విషయంలో గుజ్జు పరిశ్రమలు, రైతులు పరస్పర సహకారం తో మాత్రమే అభివృద్ధి చెందాలన్నారు. పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువ అవ్వడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని నిస్సహాయత వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జిఎస్టిని తగ్గించాలి, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, పల్ప్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

**(3వ పేజీ తరువాయి)** బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..

1)కడపకు చెందిన జి. నాగరత్నమ్మ ఇది వరకు నాకు పింఛన్ వచ్చేదని గత మూడు సంవత్సరాలనుండి పింఛన్ రావడంలేదు పింఛన్ ఇప్పించవలసిందిగా కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు.

2)రైల్వే కొండాపురం మండలం ఏటూరు గ్రామానికి చెందిన పి. హరినాథ్ రెడ్డి తన కొడుకు మతిస్టిమితం లేని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలంటూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు.

3) మైదుకూరు మండలం ఆదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన రాజమ్మ మా గ్రామంలో 5.00 ఎకరాల భూమి ఉన్నది.ప్రభుత్వం వారు నాకు 1.68సెంట్లు కేటాయించినది సర్వే నెంబర్ ప్రకారం సబ్ డివిజన్ చేయవలినదిగా కోరుతూ అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి వెంకటపతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, భూగర్భ జల శాఖ,డి.డి. మురళీధర్, పర్యాటక శాఖ అధికారి సురేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**– సీఐ నరసింహ రాజు...!!**




**ఒంటిమిట్ట పెన్ పవర్ నవంబర్ 17 :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సిఐ నరసింహా రాజు అన్నారు. సోమవారం కడప జిల్లా ఒంటిమిట్ట సిఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ నరసింహా రాజు మాట్లాడుతూ ఒంటిమిట్ట సర్కిల్‌లో శాంతి భద్రతలను పరిరక్షిస్తారని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.




ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు

# తండ్రి ప్రేమను మాటల్లో నిర్వచించగలమా?

**కడప పెన్ పవర్ నవంబర్ 17 :** తండ్రి వార్తాపత్రికలు వేసే వ్యక్తి ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు నాకు వార్తాపత్రికను అందించడానికి వచ్చేవాడు, నేను మా ఇంటి వసారాలో నడవడం గమనించేవాడు. అలా నా ఇంటి ముందు గేటు దాటుతూ, సైకిల్ ఆపకుండానే న్యూస్ పేపర్ ని బాల్కనీలో విసిరేసి "నమస్తే బాబూజీ" అని పలకరించి వేగంగా ముందుకెళ్లిపోయేవాడు. సంవత్సరాలు గడిచేకొద్దీ నేను పెద్దవాడినయ్యాను, నా మేల్కొనే సమయం కూడా మారిపోయింది. ఇప్పుడు నేను ఉదయం 7 గంటలకు లేస్తున్నాను. చాలా రోజులుగా నేను ఉదయం నడకకు వెళ్లకపోవడంతో, ఒక ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో, నా యోగక్షేమాలు తెలుసుకోవడానికి అతను నా ఇంటికి వచ్చాడు. ఇంట్లో అంతా బాగానే ఉందని, నేను ఆలస్యంగా లేవడం ప్రారంభించానని తెలుసుకుని, ముకుళిత హస్తాలతో, "బాబూజీ! నేనొక విషయం చెప్పవచ్చా?" అని అడిగాడు. "ఫర్వాలేదు, చెప్పు" అన్నాను.

అతను ఇలా అన్నాడు, "ఉదయం త్వరగా లేచే మంచి అలవాటును మీరు ఎందుకు మార్చుకుంటున్నారు? నేను ఉదయాన్నే విధానసభ రహదారి నుండి వార్తాపత్రికలను తీసుకొని వస్తాను. మీరు వార్తాపత్రికల కోసం ఎదురుచూస్తూ ఉంటారని, మీకు వార్తాపత్రికను అందించడం ఆలస్యం అవకూడదని అనుకుంటూ, చాలా వేగంగా సైకిల్ తొక్కుకుంటూ వస్తాను." నేను ఆశ్చర్యంగా "నువ్వు విధానసభ రోడ్డు నుండి వార్తాపత్రికలు తెస్తావా?" అన్నాను. "అవును, అక్కడ నుండే మొదటి పంపిణీ ప్రారంభమవుతుంది," అతను సమాధానం చెప్పాడు. నేను అతనిని మరొక ప్రశ్న అడిగాను, "అయితే అప్పుడు నువ్వు ఎన్ని గంటలకు నిద్ర లేస్తావు?" "రెండున్నరకి లేస్తాను ... మూడున్నరకి అక్కడికి చేరుకుంటాను" చెప్పాడు. "అప్పుడు?" నేను మళ్ళీ అడిగాను. " వార్తాపత్రికలు పంచిన తరువాత, ఏడు గంటలకు నేను ఇంటికి వెళ్లి పడుకుంటాను. పది గంటలకు ఆఫీసుకు వెళ్తాను. పిల్లలను పెంచడానికి, కుటుంబ పోషణకి ఇవన్నీ చేయాలి కదా",అన్నాడు. నేను కొన్ని క్షణాలు అతని వైపు చూస్తూ ఉండిపోయాను, "సరే! నువ్విచ్చిన విలువైన సూచనను నేను గుర్తుంచుకుంటాను", అన్నాను. ఆ సంఘటన జరిగి దాదాపు పదిహేనేళ్లు గడిచిపోయాయి. ఒకరోజు ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో మా ఇంటికి వచ్చి ఒక ఆహ్వానపత్రిక ఇచ్చాడు. "బాబూజీ! నా కూతురి పెళ్లి... మీరు మీ కుటుంబంతో తప్పక రావాలని కోరుకుంటున్నాను", అన్నాడు.

పెళ్లిపత్రికను చూసిన వెంటనే ఒక డాక్టర్ అమ్మాయికి డాక్టర్ అబ్బాయికి పెళ్లి అని తెలిసింది. నేను గబుక్కున అనాలోచితంగా, "మీ అమ్మాయా?" అనడిగాను. నేను ఏ ఉద్దేశ్యంతో అడిగానుకున్నాడో, అతను వెంటనే," అదేంటి బాబూజీ అలా అడుగుతున్నావు! ఈమె నా కూతురే!", అన్నాడు. వెంటనే నా వైఖరిని సరిదిద్దుకుని, " అంటే నా ఉద్దేశ్యం, నీ కుమార్తెను డాక్టర్ ని చేసినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను", అంటూ మా మధ్య ఇబ్బందిని తొలగించాను. "అవును బాబూజీ! నా కుమార్తె %ఖ+వీజ% నుండి %వీదీదీూ% చేసింది. ఆమె కాబోయే భర్త కూడా అక్కడ %వీణౌ నా కుమారుడు కూడా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాడు" అన్నాడు.





Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS



తలుపు దగ్గర నిలబడి లోపలికి పిలవాలా వద్దా అని ఆలోచిస్తూ ఉండగా, "సరే బాబూజీ! నేను ఇంక బయలుదేరాను.....ఇంకా చాలా కార్డులు పంచాలి.....పెళ్ళికి దయచేసి తప్పకుండా రండి. మీ కుటుంబంతో రండి, నా కుటుంబం మిమ్మల్ని చూసి చాలా సంతోషిస్తుంది" అన్నాడు. నేనెప్పుడూ అతనిని లోపలికి రమ్మని పిలవలేదు, ఈరోజు హఠాత్తుగా లోపల కూర్చోమని ఆహ్వానిస్తే, అది బూటకమే అవుతుంది. కాబట్టి గౌరవంగా ఒక నమస్కారం పెట్టి, నేను బయటి నుండే అతనికి వీడ్కోలు పలికాను. ఆ సంఘటన జరిగిన రెండేళ్ల తర్వాత, అతను ఇంకోసారి నా ఇంటికి వచ్చినప్పుడు, అతని కొడుకు జర్మనీలో ఎక్కడో పనిచేస్తున్నాడని మా సంభాషణలో తెలిసింది. ఇప్పుడింక, నా ఉత్సుకత ఆపుకులేక, చివరికి అతనిని ఒక ప్రశ్న అడిగాను: "నీ పరిమిత ఆదాయంతో నీ పిల్లలకు ఉన్నత విద్యను ఎలా అందించావు?" "బాబూజీ! ఇది చాలా పెద్ద కథ, కానీ నేను మీకు క్లుప్తంగా చెప్పడానికి ప్రయత్నిస్తాను. వార్తాపత్రికలు, నా ఉద్యోగమే కాకుండా, నేను ఖాళీ సమయంలో కూడా కొన్ని పనులు చేస్తూనే ఉంటాను. నా రోజువారీ ఖర్చులు కూడా చాలా జాగ్రత్తగా నిర్వహించుకుంటాను. నేను రాత్రిపూట మాత్రమే మార్కెట్ కి వెళ్లి తక్కువ ధరకు లభించే గుమ్మడి, పొట్లకాయ, బెండకాయలు కొంటాను ... ఎందుకంటే రాత్రిపూట దుకాణాలు మూసే సమయంలో దుకాణదారులు చాలా తక్కువ ధరకే కూరగాయలు ఇస్తారు.

ఒకరోజు, నా కొడుకు ఇరుగుపొరుగు పిల్లలతో ఆడుకోవడానికి వారి ఇంటికి వెళ్ళాడు, ఎర్రటి ముఖంతో, కళ్ళ నీళ్లతో తిరిగి వచ్చాడు. మమ్మల్ని చాలా ప్రశ్నలు అడగాలని అనుకున్నాడు. ఆ సాయంత్రం అందరం భోజనానికి కూర్చున్నప్పుడు, మా అబ్బాయి కంచంలో కూర, చపాతీని చూసి ఏడవడం మొదలుపెట్టాడు. తల్లితో ఇలా అన్నాడు, "ఏంటి ఇది.. ఎప్పుడూ అదే గుమ్మడికాయ, బెండకాయ, పొట్లకాయ ... రుచి పచి లేని కూరగాయలు ...ఇవన్నీ తిని, తిని అలసిపోయాను. నేను నా స్నేహితుల ఇంటికి వెళ్ళినప్పుడు, వాళ్ళు బఠానీలు-పనీర్, కోఫ్తాలు, దమ్ ఆలూ, ఒకటి కాదు... ఇంకా చాలా తింటారు! ఇక్కడేమో, కేవలం ఒక కూర, ఎండిన చపాతీ మాత్రమే ."

నేను అతని వైపు ప్రేమగా చూసి, "ముందు నువ్వు ఏడుపు ఆపితే, తర్వాత మాట్లాడుకుందాం" అన్నాను.

అప్పుడు నేను, "నాయనా! ఎప్పుడూ నీ కంచంలోనే చూసుకో. ఎదుటివాళ్ళకి ఉన్నదానిని మనం చూసుకుంటే అసలు మన దగ్గర ఉన్నవాటిని కూడా మనం ఆస్వాదించలేం. ఇప్పుడు, ఈ క్షణంలో మనకు ఏది ఉందో దానిని హృదయపూర్వకంగా అంగీకరించాలి. భగవంతునికి ధన్యవాదాలు తెలుపుకుని, ఎల్లప్పుడూ మన భవిష్యత్తును మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. ఎల్లప్పుడూ నిన్ను నీవు విశ్వసించు, నీ భవిష్యత్తును మార్చే శక్తి నీకు మాత్రమే ఉంది, వేరెవరికీ లేదు. నిన్ను నీవు ఇంకా మెరుగుపరచుకోవడానికి, ఇంకా మంచిగా అవడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూ ఉండు. నా కొడుకు కన్నీళ్లు తుడుచుకుని, ఆ తర్వాత నవ్వుతూ నా వైపు చూసి,'ఈ రోజు నుండి నేను నా జీవితాన్ని ఎవరితోనూ పోల్చుకోను, నా భవిష్యత్తును బాగు చేసుకోవడానికి నా వంతు కృషి చేస్తానని వాగ్దానం చేస్తున్నాను', అన్నాడు. అప్పటి నుండి, నా పిల్లలు ఎవరూ నా నుండి ఏ కోరికలు కోరలేదు, ఏమీ ఆశించలేదు. పరిమిత వనరులతో, వారు తమ జీవితాన్ని మెరుగుపరచుకోవడం ప్రారంభించారు. బాబూజీ! ఈ రోజు వారు ఎక్కడ ఉన్నా, అది వారి త్యాగాల ఫలితమే". నేను మౌనంగా, శ్రద్ధగా అతని మాటలు వింటూనే ఉన్నాను. నా హృదయపు లోతుల్లో తండ్రి ప్రేమ యొక్క శక్తిని అనుభవించగలిగాను. మన భవిష్యత్తు, మన విధి, దానిని మనం ఎంత బాగా నిర్మించుకుంటాం అన్నది, మనపైనే ఆధారపడి ఉంటుంది.


**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

## నమాజ్ ఇస్తేమా కమిటీ కార్యవర్గ సమావేశం



**వైయస్సార్ కడప పెన్ పవర్ నవంబర్ 17 :** వచ్చే ఏడాది జనవరి 23,24,25 తేదీల్లో కడప జిల్లాలో రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎం.డి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన నమాజ్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎం డి ఫరూక్ హాజరుకాగా కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ జిల్లా ఎస్పీ సెల్కే నచకేత్ విశ్వనాథన్ పాల్గొన్నారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇస్తే మా కార్యక్రమాన్ని ఈసారి కడప జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరిలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యవర్గ కమిటీ సభ్యులు అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ,బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చి ఏడాది జనవరి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడానికి పక్క ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు మౌలిక వసతులు కల్పనలు, వివిధ రకాల విధులు నిర్వహించ డానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. మా కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని కొప్పర్తి ఏపీఐఐసీ ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ, దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీ పెద్దలు హాజరుకానున్నయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కార్యవర్గ సమితీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,కడప కమిషనర్ మనోజ్ రెడ్డి,కార్య వర్గ సభ్యులు స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై ఫిర్యాదుకు రాష్ట్ర లోకాయుక్త సంస్థ




**వైయస్సార్ కడప పెన్ పవర్ నవంబర్ 17 :** ప్రభుత్వ అధికారి,ఉద్యోగి విధుల్లో నిర్లక్ష్యం,అవినీతి, చట్ట విరుద్ధంగా చేయకూడని పనులు చేయడం, చేయాల్సిన విధులు బాధ్యతలు నిర్వహించక పోవడం. మొదలగు వాటిపై ఫిర్యాదులు స్వీకరించి విచారణ జరిపి చర్యలు తీసుకోవడానికి వున్న సంస్థ రాష్ట్ర లోకాయుక్త సంస్థ.


**ఫిర్యాదుకు రుసుము :** రూ.150/- రుసుము పోస్టల్ ఎంఓ లేదా బ్యాంక్ డిడి చెల్లించి ఫిర్యాదు తో పాటు జత చేసి పంపాలి.

**ఫిర్యాదులు పంప వలసిన చిరునామా:** మేలుకో వినియోగదారుడా ఇకనైనా మేధావులు యువత మౌనం వీడి రాష్ట్ర ప్రజలు అవినీతి అంతం వైపు అడుగులు వేయండి. గూగుల్ సెర్చ్ చేయండి భావి తరాల భవిష్యత్తు కోసం.

## శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు సాంస్కృతిక శోభ







**తిరుపతి పెన్ పవర్ నవంబర్ 17 :** శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**వాహన సేవల్లో సాంస్కృతిక కార్యక్రమాలు :** చిన్న శేష వాహనంలో భాగంగా సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్రం నుండి గుస్సాడి, బతుకమ్మ, చెక్కభజనలతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదేవిధంగా, తిరుపతి ఎస్వీ మ్యూజిక్ కాలేజీ నుండి నృత్యం, కత్తి నాట్యం, రాజమండ్రి నుండి నెమలి డ్యాన్స్, అన్నమాచార్య ప్రాజెక్టు నుండి కోలాటం, కూచిపూడి నృత్యం, సాంప్రదాయ పాఠశాల కళాకారులు దీపలక్ష్మీ నృత్యం, దాస సాహిత్య ప్రాజెక్టు నుండి విజయవాడ కు చెందిన కోలాటం, కర్నాటక నుండి పద్మావతీ కల్యాణం భరత నాట్యం ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, తిరుచానూరు ఆస్థానమండపంలో ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో శ్రీ మునిరత్నం, శ్రీ కృష్ణారావు, శ్రీ చంద్రశేఖర్ బృందం మంగళధ్వని, ఉదయం 5:30 నుండి 6:30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీమతి సరళ బృందం లక్ష్మీ సహస్రనామ పారాయణం, ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన పండితులచే చతుర్వేద పారాయణం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎస్ వి సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీ జయరామ్ బృందం భక్తి సంగీత కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నది. అనంతరం మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు తాడేపల్లిగూడెంకు చెందిన శ్రీ బాల సుందరం బృందం హరికథ గానం చేశారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీమతి మాధురి బృందం అన్నమయ్య విన్నపాలు, సాయంత్రం 5:30 నుండి 6 గంటల వరకు ఊంజల సేవలో తిరుపతికి చెందిన శ్రీ రంగనాథ్ బృందం అన్నమయ్య సంకీర్తనలను గానం చేశారు. అదేవిధంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6.30 గంటల నుండి రాజమండ్రి కి చెందిన శ్రీమతి లక్ష్మీ దీపిక బృందం కూచిపూడి నృత్యం, అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6:30 గంటల నుండి బెంగుళూరు చెందిన శ్రీమతి శ్రీమతి సత్యబాంబ బృందం, కర్నూలుకు చెందిన శ్రీ ఆంజనేయులు బృందం భక్తి సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రామచంద్ర పుష్కరిణి వద్ద సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ కు చెందిన శ్రీ పృథ్వీరాజ్ నామ సంకీర్తన భక్తులను ఆకట్టుకుంది. తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో సాయంత్రం 6.30 గంటల నుండి ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులచే గానం మురళీ గానం, కూచిపూడి నృత్యం ప్రదర్శించారు.

## సౌదీ బస్సు ప్రమాదంపై
# గడికోట శ్రీకాంత్ రెడ్డి దిగ్భ్రాంతి




**అన్నమయ్య పెన్ పవర్ నవంబర్ 17 :** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుంచి మదీనా వెళుతున్న భారతీయ యాత్రి కుల బస్సు, అగ్ని ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న 45 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబాలకు శ్రీకాంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.







ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన కడప కలెక్టర్ మరియు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి




Virtuous Action ధర్మాచరణ --
"ధర్మాచరణ అనేది నిర్భయంగా, ధైర్య, శౌర్యాలతో ఆచరింపబడే కర్మ!"

------ లాలాజీ

"Virtuous is the action that is performed in fearlessness, courage and valour!" ----- Lalaji




"Etiquette is the soul of Spirituality!"

----- Lalaji

"శిష్టాచారము (నైతికత), ఆధ్యాత్మికతకు ఆత్మ వంటిది!"


-----లాలాజీ

# జీవితంలో ఏ సమయం మనకు జీవితానికి సంబంధించిన లోతైన పాఠాలను నేర్పుతుంది?

**కడప పెన్ పవర్ నవంబర్ 17 :**

సమయం





ఒకప్పుడు ఒక రాజుకి ఒక గుర్రపు వ్యాపారితో స్నేహం ఏర్పడింది. వ్యాపారి రాజు కోసం ఉత్తమమైన గుర్రాలను తీసుకువచ్చేవాడు, గుర్రాలు చాలా ఆరోగ్యంగా, చురుకైనవిగా ఉండటం వలన, రాజు హృదయం ఆనందంతో నిండిపోయేది. వాటన్నింటినీ ఎంత ధర వెచ్చించయినా కొనేవాడు. చాలా సార్లు, వ్యాపారి రాజుకు చాలా ఖరీదైన గుర్రాన్ని బహుమతిగా ఇచ్చేవాడు. రాజు కూడా దానిని నిరభ్యంతరంగా స్వీకరించేవాడు. వారిరువురి మధ్య చాలా మధురమైన, సన్నిహితమైన స్నేహం ఉండేది, రాజు తన స్నేహితుడితో ఎన్నడూ రాజన్న హోదాలో ప్రవర్తించేవాడు కాదు. వ్యాపారి కూడా రాజును తనకంటే ఉన్నతమైన వాడని భావించి అతనితో మాట్లాడేవాడు కాదు. ఇద్దరికీ ఒకరికొకరంటే చాలా గౌరవం, ప్రేమ ఉండేది. కాలక్రమేణా, వ్యాపారి డబ్బును కోల్పోవడం ప్రారంభించాడు. అతను తన గుర్రాలను ఎక్కడ అమ్మినా, పెట్టిన ఖర్చు కంటే తక్కువ డబ్బు రావడం మొదలయింది. అలాగే, అతని ఖరీదైన, ఉన్నత జాతి గుర్రాలు గుర్తుతెలియని వ్యాధులతో చనిపోవడం ప్రారంభించాయి. తన జీవితంలో చాలా కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆ కష్టాల నుంచి గట్టెక్కేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ, కష్టాలు పెరుగుతూనే ఉన్నాయి. నెమ్మదిగా, అతని ఆదాయం తగ్గిపోయి, దాచుకున్న డబ్బు వ్యయం అయిపోయి, క్రమంగా బీదవాడైపోయాడు. మొదట, అతను తన కష్టాలను రాజు నుండి దాచాడు. అయితే ఉండేందుకు ఇల్లు, పిల్లలకు రెండు పూటలా భోజనానికి కూడా కష్టమైపోవడంతో భార్య కోరిక మేరకు రాజాస్థానానికి వెళ్లాడు. తన కష్టాలను రాజుకు తెలియజేసి, కొంత డబ్బు సహాయం చేయమని అడిగాడు కానీ, రాజును సహాయం అడగవలసివస్తున్నందుకు వ్యాపారి సిగ్గుతో తలదించుకున్నాడు. వ్యాపారి చెప్పేది ఓపికగా, శ్రద్ధగా విన్న రాజు, "మిత్రమా, నీవు ఏ పని చేయగలవు?" అని వ్యాపారిని అడిగాడు. వ్యాపారి కాసేపు ఆలోచించి, "నేను నా జీవితమంతా గుర్రపు పని మాత్రమే చేసాను, కానీ చాలా కాలం క్రితం కొరడాల తయారీలో శిక్షణ తీసుకున్నాను. బహుశా, అది చేయగలగుతానేమో", అన్నాడు. రాజు కొంచెం ఆలోచించి, కోశాధికారితో, "నా స్నేహితుడికి 500 నాణేలు ఇవ్వండి. అతను ఎప్పుడు వచ్చినా కారణం అడగకుండా 500 నాణేలు ఇవ్వాలి", అని ఆజ్ఞాపించాడు. రాజు మాటలు విన్న వ్యాపారి 500 నాణేలు సరిపోవని, ఇబ్బందిగా అనిపించినా చిరునవ్వుతో రాజు సహాయాన్ని స్వీకరించాడు. కాలం గడుస్తూ ఉంది. వ్యాపారి వచ్చినప్పుడల్లా, కోశాధికారి ఎటువంటి ప్రశ్నలు అడగకుండా అతనికి 500 నాణేలు ఇచ్చేవాడు. వ్యాపారి కూడా తన వంతు ప్రయత్నంగా, పూర్తి అంకితభావంతో కొరడాలను తయారుచేసేవాడు. కానీ ఏదోఒక లోపం, లేదా ఏదోఒక కారణంగా తరచుగా అతను పెట్టిన ఖర్చు కంటే తక్కువ పొందేవాడు. అదృష్టవశాత్తూ, రాజు చేస్తున్న సహాయంతో, ఇప్పుడు అతను తన కుటుంబానికి ఆహారం సమకూర్చడంలో ఎటువంటి ఇబ్బంది పడట్లేదు. కొన్ని నెలలు గడిచినా వ్యాపారి పట్టువదల్లేదు. అతను కొరడాలను తయారు చేయడంలో మరింత కష్టపడుతూ, విక్రయించడంలో మరింత శ్రద్ధపెడుతూ పనిచేశాడు. ఎల్లప్పుడూ ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందడానికి ప్రయత్నించాడు. క్రమంగా, వ్యాపారి నిష్ణాతుడయ్యాడు, నైపుణ్యత సాధించాడు. అతని కొరడాలు మునుపటి కంటే చాలా చక్కగా తయారవుతున్నాయి. ఇప్పుడు కొంత లాభం రావడం కూడా మొదలయింది. మళ్లీ తన ఇల్లు అమర్చుకునే ఏర్పాట్లు మొదలుపెట్టాడు. కాలక్రమేణా కావల్సినంత డబ్బు కూడబెట్టిన తర్వాత, ఒక స్నేహితుడిగా రాజు తనకు డబ్బు ఇచ్చినప్పటికీ, ఇప్పుడు తన పరిస్థితి మునుపటి కంటే మెరుగ్గా ఉండడం వలన, రాజుకు ఆ డబ్బు కొద్ది, కొద్దిగా తిరిగి చెల్లించేయాలని అనుకున్నాడు. అతను 500 నాణేలు తీసుకుని కోశాధికారి వద్దకు వెళ్లి, "దయచేసి ఈ నాణేలను మీ కోశాధికారంలో జమ చేయండి" అని అభ్యర్థించాడు. కోశాధికారి చేతులు జోడించి నిరాకరించాడు. " మీకు 500 నాణేలు ఇవ్వమని మాత్రమే నాకు ఆజ్ఞ ఉందిబీ మీ నుండి డబ్బు తీసుకునే హక్కు నాకు లేదు ఎందుకంటే అలాంటి ఆజ్ఞ నాకు ఇవ్వలేదు. మీకు కావాలంటే ఇక్కడ నుండి ఇంకొంత డబ్బు తీసుకోండి, కానీ మీరు ఇచ్చిన ఈ మొత్తాన్ని జమ చేయలేను"అన్నాడు. ఇది విన్న వ్యాపారి చాలా ఆశ్చర్యపోయాడు. అతను ఆ నాణేలతో రాజాస్థానం చేరుకుని వాటిని రాజుకు ఇచ్చి, "మహారాజా, మీ దయతో ఇప్పుడు నా వ్యాపారం బాగా జరుగుతోంది! ఇప్పుడు నేను మీ నుండి అప్పుగా తీసుకున్న డబ్బును కొద్ది కొద్దిగా తిరిగి చెల్లించాలనుకుంటున్నాను, కానీ కోశాధికారి దానిని అంగీకరించడం లేదు", అన్నాడు. అది విన్న రాజు చిరునవ్వు నవ్వి కోశాధికారితో ఇలా అన్నాడు: "ఇప్పుడు నా స్నేహితుడు నీ దగ్గరకు వచ్చి ఎంత డబ్బు అడిగినా, ఎలాంటి లెక్కా వేయకుండా, ఎలాంటి ఖాతా పెట్టకుండా తక్షణమే అతనికి ఇవ్వు." రాజు మాటలు విని వ్యాపారి చాలా ఆశ్చర్యపోయాడు. అతను ముకుళిత హస్తాలతో ఇలా అడిగాడు, "మహాప్రభూ, నా ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నప్పుడు, నేను మీ సహాయం కోసం వచ్చాను, మీరు నాకు చాలా తక్కువైనా, నిర్ణీత మొత్తం ఇవ్వాలని ఆదేశించారు. అప్పుడు నిజంగానే వింతగా అనిపించింది. కానీ ఇప్పుడు నేను మంచి స్థితిలో ఉన్నాను, నా రుణాన్ని తిరిగి చెల్లించాలనుకుంటున్నాను, ఇప్పుడేమో అడిగినంత ధనాన్ని ఇవ్వమని మీరు ఆదేశిస్తున్నారు. నాకు ఎక్కువ డబ్బు అవసరమైనప్పుడు, మీరు కేవలం చిన్న మొత్తాన్ని స్థిరంగా అందించారు. ఎందుకు అలా?" రాజు చిరునవ్వు నవ్వి, "మిత్రమా, ఆ సమయంలో నేను నీకు చాలా డబ్బు ఇచ్చి ఉంటే, నీవు సోమరివైపోయి, పని చేయనవసరం లేదనుకుని, నీ భవిష్యత్తు గురించి ఆలోచించడం మానేసిఉండేవాడివి. పని చేయని కారణంగా మరింత అధ్వాన్నమైన పరిస్థితికి దిగజారిపోయుండేవాడివి. కానీ నీకు పరిమితమైన మొత్తంలో డబ్బు ఇవ్వబడినప్పుడు, నీ పరిస్థితిని, మీ కుటుంబ పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి దాన్ని సరిగ్గా ఉపయోగించడం గురించి నీవు ఆలోచించావు. నీ అంతర్గత ప్రతిభను గుర్తించి, అంకితభావం, చిత్తశుద్ధితో పని చేయడం ప్రారంభించావు. నీ కుటుంబానికి అన్ని సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో ఉండడం వలన, నీ నైపుణ్యాలకు పదునుపెట్టుకుంటూ, అభివృద్ధి చెందడానికి ప్రయత్నించావు." "మన జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతూ, ఆ లక్ష్యాన్ని నెరవేర్చడానికి మనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకున్నప్పుడు, మనం ఖచ్చితంగా విజయం సాధిస్తాం. ఇప్పుడు నువ్వు కొరడాలను తయారు చేయడంలో చాలా నైపుణ్యాన్ని సాధించావు, ఇప్పుడు నీ వ్యాపారం బాగా సాగుతోంది...ఈ సమయంలో నీ వ్యాపారంలో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెడితే, నీ వ్యాపారాన్ని పెంచుకోవడానికి నీకు సరైన అవకాశాలు లభిస్తాయి. అంతేకాకుండా నీ కష్టానికి సంబంధించిన పూర్తి ప్రయోజనాలను కూడా పొందుతావు", అన్నాడు, రాజు తన బాధలలో, కష్టాల్లో తనకు సహాయం చేయడమే కాకుండా... వాటిని అధిగమించడానికి అతనికి పుష్కలమైన అవకాశాలను ఇచ్చి, వాస్తవానికి ఒక నిజమైన స్నేహితుడి పాత్రను పోషించాడని, వ్యాపారి అర్థం చేసుకున్నాడు.

సంపూర్ణ విజయానికి బలమైన సంకల్పంతో పాటు సరైన మార్గాలు, సరైన మార్గదర్శకత్వం ఎంతో అవసరం.

**బాబూజీ**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

# సిఐఐ సమ్మిట్ సూపర్ హిట్

* మూడు ప్రాంతాల ప్రగతే లక్ష్యం - స్వర్ణాంధ్ర సాధన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం..
* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నియోజకవర్గనియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి..



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 17. పెన్ పవర్.** విశాఖపట్నం వేదికగా నవంబర్ 14, 15 తేదీలలో నిర్వహించిన సిఐఐ,సమ్మిట్ సూపర్ హిట్ గా ముగిసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాధన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ,ఉత్తరాంధ్ర,కోస్తాంధ్రాల ప్రగతి ధ్యేయంగా సిఐఐ సదస్సు విజయవంతం కాబడిందని అన్నారు. సి,ఐ,ఐ,సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ 13.25 లక్షల కోట్లు పెట్టుబడులు,613 ఒప్పందాలు,16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో చారిత్రాత్మక అడుగులు వేయబడ్డాయని అన్నారు.ఇప్పటికే గూగుల్ రాకతో విశాఖపట్నానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది.సిఐఐ సదస్సు ద్వారా వైజాగ్ ఖ్యాతి మరింతగా పెరిగిందని అన్నారు.ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి,సింగిల్ విండో సిస్టం ద్వారా పెట్టుబడులకు అని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణం అని అన్నారు.అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరిగెత్తి రావడం చంద్రబాబు గారు,లోకేష్ గారి నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపితమైందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని అన్నారు.ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.సిఐఐ సదస్సు విజయవంతం చేయడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్న ఉద్దేశంతో ఈ సమ్మెట్ విజయాన్ని హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే తో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,కె.వి.కొండయ్య,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,రామారావు,సురేష్,హితీష్ కుమార్,బాలు,మనోహర్,సాయి తదితరులు ఉన్నారు.

## గాజువాక లో భూముల ఆక్రమణల పై ఏం ఆర్ ఓ కి ఫిర్యాదు



**కూర్మన్న పాలెం : పెన్ పవర్ 17** మహా విశాఖ నగర పాలక సంస్థ 86వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు.ఈ సందర్భంగా వార్డ్ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ గత వైసీపీ అధికారంలో ఉండగా వార్డులో అడ్డగోలుగా భూ ఆక్రమణలు చేసి అరాచకం చేసారన్నారను. వార్డులో కబ్జా చేసిన భూ బకాసులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆక్రమాలు చేసిన స్థలాలు గురించి గాజువాక తాసిల్దారుకు వార్డు కమిటీ ఆధ్వర్యంలో పిర్యాదు చేశామన్నారు. వార్డులో ఇకనుండి ఎలాంటి భూ ఆక్రమాలు జరగకుండా కాపాడాలని కోరారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వేగుంట శ్రీనివాస్,88వ, వార్డు సీనియర్ నాయకుడు మాడిశ కనకరాజు, వార్డు ఉపాధ్యక్షుడు కోర్లన రమేష్, వార్డు సెక్రటరీలు రాయుడు నాగేశ్వరావు, కాసాపు వెంకటేష్, బూత్ ఇంచార్జిలు కొలుసు వీరభద్రరావు, లక్కరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతుల వివాహ వార్షికోత్సవం

* కనకమహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు
* వేద ఆశీర్వచనం మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారితో ప్రత్యేక దర్శనం, పూజలు నిర్వహించారు. అమ్మవారి గర్భాలయంలో పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజ చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.తరువాత వేద పండితుల ఆశీర్వచనాల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరిం చిన ఎమ్మెల్యే దంపతులు, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వేద ఆశీర్వచనం మండ పం ను ఘనంగా ప్రారంభించారు. త్వరలో నిర్వ హించనున్న మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్ల ను కూడా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో ఈఓ శోభారాణి, ఏఈఓ ఆనంద్, ఈఈ రమణతో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## దారాలమ్మ తల్లిని దర్శించిన రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరి గంగులయ్య

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 17:** రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్, అరకు పార్లమెంట్%-%పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య దారకొండలోని దారాలమ్మ తల్లిని దర్శించుకున్నారు.గూడెం కొత్తవీధి మండలంలోని దారకొండ ప్రాంతంలో జనసేన నాయకులు గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరుకావడానికి వెళ్తున్న సందర్భంగా డాక్టర్ గంగులయ్య అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఆ తర్వాత అక్కడి సిబ్బంది చైర్మన్ గంగులయ్యకు ఘనంగా సన్మానం చేసి, అమ్మవారి ఫోటోను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు సీతారాం, వీర వెంకట్,ఐటి ఇన్చార్జ్ సాలేబు అశోక్, పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రశాద్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ విరోజి త్రిమూర్తులు, చిక్కుడు అశోక్, గబులంగి గణేష్, గుండ్ల రఘువంసి, కూడా మధు, అనిల్, ఇమ్మానియేల్,తో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## మోపాడలో అయ్యప్ప ఇరుముడుల వేడుకల్లో నేతల సందడి





**బిమిలి, పెన్ పవర్, నవంబర్ 17 :**మోపాడ అయ్యప్ప స్వామి ఇరుముడుల కార్య క్రమం మోపాడ గ్రామంలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పల నాయుడు తనయుడు, వైయస్సార్‌సీపీ నెల్లిమర్ల నియో జకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బడు కొండ ప్రదీప్ నాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ వేడుకలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను, ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి పాల్గొన్నారు. ప్రదీప్ నాయుడు సతీమణి, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ కూడా వెంటన్నారు.
అయ్యప్ప మాలధారణలో పాల్గొన్న ప్రదీప్ నాయుడుకు చిన్న శ్రీను దంపతులు ఆశీర్వా దాలు అందించారు. భక్తి వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిశు మరణాల నేపథ్యంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి పర్యటన

బాధిత కుటుంబాలతో కలిసి వివరాలు తెలుసుకున్న ఝూసిభాయి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 17.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో వరుస పిల్లల మరణాలు జరిగిన నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి సిహెచ్ ఝూసిబాయి దారెల పంచాయతిలో పర్యటించారు. పంచాయతీలోని కుమ్మరిపుట్టు, తలింబ గ్రామాలలో పర్యటించిన ఆమె బాధిత కుటుంభ సబ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆశ, ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడి పిల్లల మరణాలకు గల కారణములు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతు.. కొంతకాలంగా చలితీవ్రత పెరుగుతుండడంతో పిల్లలకు తీసుకొను జాగ్రతలపై సలహా సూచనలు అందించారు. అంగన్వాడి కార్యకర్తలు విధులు సక్రమంగా నిర్వహించాలని, గ్రామాలలో విషజ్వరాలు ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే సూపర్వైజర్ లకు తెలియజేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో క్రమం తప్పకుండ ప్రీస్కూల్ జరగాలని, అందరు పిల్లలు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం మద్యాహ్నం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఅర్డినేటర్ యస్. చంద్రమౌళి, సెక్టారు సుపెర్వైజరు సిహెచ్ వరహాలమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ వి. సురేష్, ఎంఎల్ హెచ్ పి తులసి, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డ్ వారీగా పర్యటించిన గణేష్ కుమార్ బూత్ కమిటీలపై దృష్టి

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బూత్ కమిటీల బలోపేతం అత్యంత కీలకం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**వార్డ్ స్థాయిలో బూత్ కమిటీల ద్వారానే పార్టీ శక్తి దృఢమవుతుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. సోమవారం 32, 34, 36, 37 వార్డులలో ఆయన పర్యటించి, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, వచ్చే ఏడాది జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు, మార్చిలో జీవీఎంసీ ఎన్నికలు జరిగే నేపథ్యంలో బూత్ కమిటీల ఏర్పాటు చాలా కీలకమని గుర్తు చేశారు. పార్టీకి కష్టపడి పనిచేసే వారికి కమిటీ ల్లో ప్రాధాన్యం కల్పించబడుతుందని హామీ ఇచ్చారు.పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్ ద్వారా ప్రతి నాయకుడి, కార్యకర్త పని తీరును అధిష్ఠానం పరిశీలిస్తోందని చెప్పారు. ఈ పరిస్థి తుల్లో బూత్ కమిటీల ఏర్పాటు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని హితవు పలికారు. పనితీరు ఉన్న, శ్రద్ధతో పనిచేసే వారిని కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.
ఈ సమావేశాల్లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 34వ వార్డు నాయకుడు లింగం శ్రీను, 36వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ షకీల్, 37వ వార్డ్ అధ్యక్షులు ఆకుల యేసు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయి డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గంగళ్ల రామరాజు, సౌత్ వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, జిల్లా%-%వార్డు కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురుగప్ప గ్రూప్ చైర్మన్ ఎ.వెల్లయన్ మరణం

కోరమండల్ కుటుంబం సంతాపం




**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 17 :**కోరోమండల్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఎమెరిటస్ మరియు మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణా చలం వెల్లయన్ (1953–2025) అనంత లోకాలకు చేరిన నేపథ్యంలో కోరమండల్ కుటుంబం తీవ్ర విచారం వ్యక్తం చేసింది.
అనేక దశాబ్దాల పాటు మురుగప్ప గ్రూప్‌కు తన అంకితభావం, దూరదృష్టి, శిస్సు మరియు వ్యూహాత్మక నాయకత్వంతో సేవలందించిన వెల్లయన్, గ్రూప్‌ను దేశంలోని అత్యంత గౌరవ నీయమైన సమ్మేళన సంస్థలలో ఒకటిగా తీర్చి దిద్దడంలో కీలకపాత్ర పోషించారు. విభిన్న వ్యాపార విభాగాల విస్తరణ, సంస్థాగత అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయంగానే నిలుస్తుందని కంపెనీ పేర్కొంది.
ఆయన సేవలను స్మరించుకుంటూ, కోరమం డల్ మరియు అనుబంధ యూనిట్లలో సోమవా రం సాయంత్రం 4 గంటలకు సంబంధిత ప్లాంట్ హెచ్.ఆర్ విభాగాల సూచన మేరకు ప్రార్థన మరియు సంతాప సమావేశాలు నిర్వహించారు.

## 19న పుట్టపర్తికి ప్రధాని...



**అనంతపురం, నవంబర్ 17, పెన్ పవర్:** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు జరుగుతున్నాయి గత గురువారం రోజున ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్నారు. మరోవైపు సత్యసాయి శతజయంతి సందర్భంగా బాలికల కోసం సత్యసాయి ట్రస్టు కొత్త పథకం తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. నవంబర్ 19న ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని చేతుల మీదుగా పథకం ప్రారంభిస్తారనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇది కేవలం సత్యసాయి జిల్లాకే పరిమితమా.. కాదా అనేది కూడా తెలియాల్సి ఉంది.సత్యసాయి ట్రస్టు.. రాయలసీమ జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, విద్యార్థులకు అండగా నిలుస్తోంది. సామాజిక అవసరాలను గుర్తిస్తూ.. పేదల బతుకుల బాగు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ప్రస్తుతం సత్యసాయి శత జయంతి కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే.గురువారం రోజు నుంచి (నవంబర్ 13) పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు పుట్టపర్తిలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్నారు. వీరి కోసం ట్రస్టు భోజన ఏర్పాట్లు కూడా చేసింది. అయితే సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా బాలికల కోసం ఓ కొత్త పథకం తెచ్చే ఆలోచనలో సత్యసాయి ట్రస్టు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన లేదు.అయితే ప్రభుత్వ స్కూళ్లల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదువుతున్న బాలిక వివరాలు ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా డీఈవోను సత్యసాయి ట్రస్టు అధికారులు కోరటంతో ఈ వార్తలకు బలం చేకూరుతోంది.జిల్లాలో పదేళ్లలోపు బాలికలు 3800 మంది వరకూ ఉన్నట్లు అధికారుల అంచనా. ఈ వివరాలనే శ్రీసత్యసాయి ట్రస్టుకు అందించినట్లు తెలిసింది. పోస్టల్ డిపార్టుమెంట్ సాయంతో వీరికి పోస్టాఫీసుల్లో అకౌంట్లు తెరిచే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. బ్యాంక్ అకౌంట్లు తెరిచిన తర్వాత మండలాల వారీగా బాలికల అకౌంట్లోకి కొత్త మొత్తాన్ని ట్రస్టు జమ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించే ఆలోచనలో ట్రస్టు యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది.మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 19న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలలో పాల్గొనడం కోసం నవంబర్ 19వ తేదీన ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి రానున్నారు. నవంబర్ 19వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి చేరుకుంటారు. వేడుకల్లో పాల్గొన్న అనంతరం.. 11.15 గంటలకు తిరిగి బయల్దేరనున్నట్లు సమాచారం.ఈ సందర్భంగానే శ్రీసత్యసాయి ట్రస్టు బాలికల కోసం తీసుకువచ్చే కొత్త పథకాన్ని మోదీ ప్రారంభిస్తారంటూ వార్తలు వస్తున్నాయి. మరోవైపు నవంబర్ 23న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర రాష్ట్రాల సీఎం, గవర్నర్లు సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరుకానున్నారు.

## గ్రేటర్ తిరుపతి విస్తరణ దిశగా అడుగులు




**తిరుపతి, నవంబర్ 17, పెన్ పవర్:** ఏపీలోని కూటమి ప్రభుత్వం.. తిరుపతి అభివృద్ధి కోసం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ తిరుపతగా విస్తరించేందుకు రెడీ అయ్యింది. ఈక్రమంలో చంద్రగిరి, రేణిగుంటతో పాటు మరో రెండు మండలాల్లోని 10 గ్రామ పంచాయతీలను తిరుపతిలో విలీనం కాబోతున్నాయి. నవంబర్ 18న జరిగే అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందనున్నాయి. దీంతో తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ పరిధిలోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతిని అభివృద్ధి చేయడం కోసం గ్రేటర్ తిరుపతిగా మారుస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో తిరుపతి విస్తీర్ణం మాత్రమే కాక... ఆదాయం, జనాభా కూడా పెరుగుతుంది. అలానే చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్దం పంచాయతీలు కూడా తిరుపతిలో కలసిపోయాయి. ఈక్రమంలో మరికొన్ని గ్రామ పంచాయతీలను గ్రేటర్ తిరుపతిలో కలిపిందేకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. మరో రెండు రోజుల్లో ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందనున్నాయిగ్రేటర్ తిరుపతి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు.. గత నెల అనగా అక్టోబర్ 24న తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం తర్వాత తిరుపతి నగర విస్తీర్ణం 30.17 చదరపు కిలోమీటర్ల నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో.. నాలుగు మండలాలైన చంద్రగిరి, ఏర్పేడు, తిరుపతి గ్రామీణ, రేణిగుంట మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా అధికారులు ప్రతిపాదనలు చేశారు. అయితే వీటిల్లో 53 గ్రామ పంచాయతీలు మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. మరో 10 గ్రామ పంచాయతీలు మిగిలిపోయాయి. తాజాగా నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో వాటిని కూడా విలీనం చేస్తూ నిర్ణయం తీసుకోనున్నారు.ముందుగా ప్రతిపాదించిన 63 గ్రామ పంచాయతీల విలీనంలో మిగిలిని పది గ్రామ పంచాయతీలను కూడా గ్రేటర్ తిరుపతి పరిధిలో విలీనం చేయనున్నారు. మరో రెండు రోజుల్లో అనగా నవంబర్ 18న నగరపాలక సంస్థ అధికారులు నిర్వహించబోయే.. అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ఆమోదించనున్నారు. దీంతో తిరుపతిలో గ్రామ పంచాయతీల విలీనం అంశం కొలిక్కి వచ్చినట్లు అవుతుంది.గత నెల అనగా.. అక్టోబర్ 24న తిరుపతి నగర పాలక సంస్థలో 63 గ్రామాలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆ 63 గ్రామాలు, హాబిటేషన్లను యూనిట్లుగా మార్చారు అధికారులు. అయితే ఈ మొత్తం 63 పంచాయతీల్లో 53 మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. మరో పది గ్రామ పంచాయతీలు మిగిలిపోయాయి.ఈ క్రమంలో నాలుగు మండలాల నుంచి 10 గ్రామ పంచాయతీలను కూడా త్వరలోనే గ్రేటర్ తిరుపతిలో విలీనం చేయనున్నారు. వీటిల్లో తిరుపతి గ్రామణ మండలం నుంచి 5 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అలానే చంద్రగిరి మండలం నుంచి 3, రేణిగుంట నుంచి ఒకటి, రామచంద్రాపురం నుంచి ఒక గ్రామ పంచాయతీ చొప్పున మొత్తం 10 గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపదానలు ఆమోదించనున్నారు. దీంతో తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ తిరుపతి పరిధిలో విలీనం కానుంది.

# బీజేపీ పెద్దలకు దగ్గరవుతున్న చంద్రబాబు



**విజయవాడ, నవంబర్ 17, పెన్ పవర్:**
ఏపీ సీఎం చంద్రబాబుకేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది. దానికి కారణం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి.. మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు. గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు. కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు. అయితే ఈ కేంద్ర పెద్దలతో నమ్మదగని మిత్రుడు అనిపించుకున్నారో.. అదే పెద్దలతో శభాష్ అంటూ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో అయితే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీ సీఎం మాట్లాడుతున్నంతసేపు తన చప్పట్లతో ప్రోత్సాహం అందిస్తూ వచ్చారు. అలాగని ఆయన ఏదో ఒక డమ్మీ కేంద్రమంత్రి కాదు. అక్షరాల ప్రధాని నరేంద్ర మోడీ కోర్ టీం లో ఉన్న నేత.2018లో ఎన్డీఏనుంచి దూరమయ్యారు చంద్రబాబు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై పనిచేసిన ఆయన.. ఉన్నఫలంగా కేంద్ర ప్రభుత్వానికి దూరమయ్యారు. ఏపీకి ప్రత్యేక హెూదా విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు. ఆ సమయంలో కేంద్ర పెద్దలతో ఢీ కొట్టినంత పని చేశారు. అప్పుడే ఏపీలో చంద్రబాబు పని పట్టాలని కేంద్ర పెద్దలు నిర్ణయించుకున్నారు. కేంద్రానికి చెందిన ప్రత్యేక టీం ఏపీలో పనిచేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం వెనుక బిజెపి వ్యూహాలు ఉన్నట్లు అప్పట్లో టిడిపి అనుమానించింది. అయితే 2019 నుంచి 2024 మధ్య ప్రతి పరిణామాన్ని గుణపాఠంగా మార్చుకుంది టిడిపి. తన తప్పు తెలుసుకున్న చంద్రబాబు కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇప్పటికీ కేంద్ర పెద్దలు చంద్రబాబును నమ్మడం లేదన్న ప్రచారానికి చెక్ చెబుతూ.. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు అభినందనలతో ముంచెత్తడం విశేషం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో.. సిఐఐ నేతృత్వంలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరిగింది. దాదాపు 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. అయితే కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది అని ఈ పెట్టుబడుల సదస్సుతో తేలిపోయింది. గత కొద్ది రోజులుగా ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయి. భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఏర్పాటు అవుతున్నాయి. తద్వారా ఏపీకి తమ సాయం ఉంటుందని కేంద్రం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. 2014 నుంచి 2024 వరకు ఏపీ విషయంలో కేంద్రం నుంచి అసంపూర్ణ సహకారం అందేది. కానీ గడిచిన 17 నెలల కాలంలో కేంద్రం వైఖరి చూస్తుంటే ఏపీ పట్ల పూర్తి ఉదారస్వభావం చూపుతున్నట్లు అర్థమవుతోంది. స్వయంగా ప్రధానికి అత్యంత సన్నిహితుడు అయిన పీయూష్ గోయల్ ఏపీ సీఎం చంద్రబాబు పట్ల చూపుతున్న గౌరవం చూస్తుంటే మాత్రం.. బిజెపి పెద్దలకు అత్యంత ఇష్టమైన నాయకుడిగా చంద్రబాబు అవతరించారని అనడంలో ఎటువంటి అతిశయక్తి లేదు.

# సెహభాష్ లోకేష్...



**విశాఖపట్టణం, నవంబర్ 17, పెన్ పవర్:**వ్యక్తి బలంగా ఉంటే వ్యవస్థ అద్భుతంగా రూపుదిద్దుకుంటుంది.. అలాంటి వ్యవస్థను నిర్మించిన వ్యక్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాడు. అంతేకాదు తనలాంటి వ్యక్తులకు మరింత బలాన్ని ఇచ్చి అత్యంత బలోపేతమైన వ్యవస్థను నిర్మిస్తాడు. సరిగ్గా ఇలాంటి సూత్రాన్ని నమ్మారు కాబట్టే చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, జాతీయస్థాయిలో అద్భుతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తన దూర దృష్టితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటి గుమ్మంగా మార్చిన ఆయన.. ఇప్పుడు తన వారసుడు నారా లోకేష్ ద్వారా ఏపీ రాష్ట్రానికి సరికొత్త దశను, అద్భుతమైన దిశను చూపిస్తున్నారు.ఏపీలో ఐటీ మంత్రిగా పనిచేస్తున్న నారా లోకేష్.. ఏపీ రాష్ట్రానికి ఐటి కంపెనీలను తీసుకురావడంలో.. వేలకోట్ల పెట్టుబడులు పెట్టించడంలో విజయవంతమవుతున్నారు. ఇటీవల విశాఖపట్నం నగరంలో గూగుల్ తన డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. మరి కొద్ది రోజుల్లో డాటా సెంటర్ నిర్మాణం కూడా పూర్తి కాబోతోంది. ఇది పూర్తయితే విశాఖపట్నం నగరం రూపురేఖలే కాదు.. ఏపీ ముఖ చిత్రమే పూర్తిగా మారిపోతుంది. గూగుల్ డాటా సెంటర్ ద్వారా సరికొత్త ఎకో సిస్టం డెవలప్ అయి.. మరిన్ని ఐటి కంపెనీలు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ఇండస్ట్రీలను డెవలప్ చేయడానికి.. వినూత్నమైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేవలం పరిశ్రమల కోసమే 50,000 ఎకరాల ల్యాండ్ బ్యాంకును సిద్ధం చేసింది.. ఇదే విషయాన్ని నారా చంద్రబాబు నాయుడు సగర్వంగా ప్రకటించారు.విశాఖపట్నం నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చడానికి కంకణం కట్టుకున్న నారా లోకేష్.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే గూగుల్ సీఈఓ ద్వారా ప్రశంసలు అందుకున్న ఆయన.. తాజాగా విశాఖపట్నంలో జరుగుతున్న %జ××% సమ్మిట్ ను పెట్టుబడులకు స్వర్గధామం లాగా నిర్మించుకుంటున్నారు. అంతేకాదు దిగ్గజ కంపెనీల అధిపతులను విశాఖపట్నం నగరానికి ఆహ్వానించి.. భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ప్రభుత్వంతో పెద్ద పెద్ద కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకోవడంలో నారా లోకేష్ కీలకపాత్ర పోషిస్తున్నారు. త్వరిత, ప్రభావంతమైన వ్యాపార అభివృద్ధిని సాధించడానికి నారా లోకేష్ దక్షతను ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా

పెద్ద పెద్ద కంపెనీల ఆధిపతులను నారా లోకేష్ కన్విన్స్ చేయగలుగుతున్నారు. నారా లోకేష్ పనితీరును కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇతర మంత్రులు ప్రశంసిస్తున్నారు.. అదాని గ్రూప్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో 40 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టింది. అంతేకాదు మరింత స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉంది. అదాని గ్రూపును ఒప్పించడంలో నారా లోకేష్ తీవ్రంగా కృషి చేశారు. %హ్=హీూ ా+ూ% మేనేజింగ్ డైరెక్టర్ జస్బీర్ గుజ్రాల్ నారా లోకేష్ పనితీరును అభినందించారు.. తమ కంపెనీ పెట్టే పెట్టుబడులకు సంబంధించి కేవలం 14 రోజుల్లోనే ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని.. దీనంతటికీ నారా లోకేష్ కారణమని గుజ్రాల్ అభిప్రాయపడ్డారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సమ్మిట్ నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు.. ఇది బలమైన భాగస్వామ్యాలకు.. ఏపీ ఆర్థిక ముఖ చిత్రం పారిపోవడానికి సహకరిస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.. ఏపీ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు.. వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.. అయితే ఈ సదస్సుకు అతిరథ మహారథులు.. పెద్దపెద్ద కంపెనీల ప్రతినిధులు హాజరు కావడంతో విశాఖపట్నం నగరం అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జిస్తోంది.

# రాజకీయాల్లోకి వంగవీటి ఆశా కిరణ్

**విజయవాడ, నవంబర్ 17, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మరో ప్రముఖ నేత కుమార్తె రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు ప్రకటించారు. ఆమె మరెవరో కాదు దివంగత వంగవీటి మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్. విజయవాడలో ఆదివారం నాడు తన తండ్రి వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. రాధా రంగా మిత్రా మండలి ఆహ్వానం మేరకు తాను ఇకపై కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. తన తండ్రి రంగా ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. కొంతకాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్న ఆశా కిరణ్, ఇకపై తన ప్రయాణం పూర్తిగా బహిరంగంగా, ప్రజల మధ్య ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కులం, మతం భేదం లేకుండా సహాయం చేసిన ఏకైక వ్యక్తి తన తండ్రి రంగా అని ఆమె అన్నారు. ప్రస్తుతం రాధా రంగా మిత్రా మండలి మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించడానికి తాను వస్తున్నానని ఆశా కిరణ్ స్పష్టం చేశారు.వంగవీటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యమైన వ్యక్తి. ఆయన పూర్తి పేరు వంగవీటి మోహన రంగా రావు. 1980లలో ఆయన కాపు సామాజిక వర్గ నాయకుడిగా విజయవాడ ప్రాంతంలో బలమైన రాజకీయ నేతగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ తరపున క్రియాశీలకంగా పనిచేసిన రంగా, 1985లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు.రంగా జీవితం రాజకీయాలు ప్రత్యర్థులతో పాత కక్షలు, ఘర్షణలతో నిండి పోయింది. 1988లో టీడీపీ హయాంలో ఆయన హత్యకు గురి కావడం అప్పటి రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద అలజడి సృష్టించింది. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లకు దారితీసి, విజయవాడలో హింసాత్మక వాతావరణానికి కారణమైంది. రంగాను ఆయన అనుచరులు కాపు సామాజిక వర్గం నాయకుడిగా, ప్రజా పోరాట యోధుడిగా భావిస్తారు. రాధా-రంగా మిత్ర మండలి వంటి సంస్థలు ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లో కొనసాగుతున్నా అనుకున్న స్థాయిలో రాణించలేకపోయారు. రాధాకృష్ణ 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ప్రస్తుతం రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ముందుగా ఆయన 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం నుంచి, 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన రాజకీయాల్లో అంత చురుగ్గా లేరు. ప్రస్తుతం ఆయన విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తాను అనడం ఆసక్తికరంగా మారింది. జనసేనలోకేనా..

**చేరేది ఆ పార్టీలోనే?**

వంగవీటి రాధాకృష్ణ అనుకున్న స్థాయిలో రాజకీయాల్లో రాణించలేకపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయన సోదరి వంగవీటి ఆశ రాజకీయాల్లోకి వస్తుండడం కొత్త సంచలనాలకు వేదిక కానుంది. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారు అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే తెలుగుదేశం పార్టీలో చేరిక విషయంలో భిన్న వైఖరి ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంలో మాత్రం అనేక సందేహాలు ఉన్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే ఆమె జనసేనలో చేరుతారని మాత్రం తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో బలమైన నాయకత్వాన్ని పవన్ కోరుకుంటున్నారు. జనసేన ప్రాతినిధ్యం పెరగాలని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వంగవీటి ఆశయాలు జనసేనలోకి తెప్పించి కీలక బాధ్యతలు కట్టబెడతారని తెలుస్తోంది. మరి చూడాలి ఏం జరుగుతుందో?

# రాయల్స్ జట్టుకు లంక దిగ్గజం డ్యూయల్ రోల్.. హెడ్ కోచ్‌తో పాటు డైరెక్టర్‌గా బాధ్యతలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ గా శ్రీలంక దిగ్గజ క్రికెటర్ కుమార్ సంగక్కర తిరిగి బాధ్యతలు చేపట్టనున్నాడు. సంగక్కరకు హెడ్ కోచ్ పాటు క్రికెట్ డైరెక్టర్‌గా బాధ్యతలు కూడా రాజస్థాన్ ఫ్రాంచైజీ అప్పగించింది. దీంతో ఐపీఎల్ 2026లో రాజస్థాన్ జట్టుకు ఈ లంక దిగ్గజం ద్విపాత్రాభినయం చేయనున్నాడు. గత సీజన్‌లో బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న విక్రమ్ రాథోర్ కు అసిస్టెంట్ కోచ్‌గా ప్రమోషన్ లభించింది. 2025లో రాజస్థాన్ జట్టు నుంచి విడిపోయిన ద్రవిడ్ స్థానంలో సంగక్కర ఈ బాధ్యతలను స్వీకరిస్తాడు. ద్రవిడ్ కూడా గత సీజన్ లో రెండు హెడ్ కోచ్ తో పాటు క్రికెట్ డైరెక్టర్ గా పని చేశాడు. “కుమార్ ప్రధాన కోచ్‌గా తిరిగి రావడం మాకు చాలా సంతోషంగా ఉంది. జట్టుకు ఏమి అవసరమో మేము పరిశీలించిన పుడు, సంగక్కరతో పరిచయం.. అతని నాయక త్వం.. రాయల్స్ జట్టుపై అతనికి ఉన్న అతని లోతైన అవగాహన జట్టుకు సమతుల్యతను తీసుకొస్తుందని భావించాము. ఒక నాయకుడిగా కుమార్ పై ఎప్పటికీ మాకు పూర్తి నమ్మకం ఉంటుంది. అతని క్లారిటీ, ప్రశాంతత, క్రికెట్ తెలివితేటలు జట్టును ముందుకు నడిపించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి”. అని రాజస్థాన్ ఫ్రాంచైజ్ ప్రధాన యజమాని మనోజ్ బదాలే సోమవారం (నవంబర్ 16) అన్నారు. సంగక్కర గతంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో కలిసి పని చేశాడు. 2021 నుండి 2024 వరకు జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. సంగక్కర జట్టుతో ఉన్నప్పుడు రాజస్థాన్ వన్ ఆఫ్ ది టాప్ జట్టుగా దూసుకెళ్లింది. 2022 ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ జట్టు ఫైనల్ కు చేరుకుంది. 2024 లో ప్లే ఆప్స్ కు అర్హత సాధించింది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ సంజు శాంసన్ ను ట్రేడింగ్ ద్వారా చెన్నై సూపర్ కింగ్స్ కు ఇచ్చేసింది. శాంసన్ స్థానంలో రాయల్స్ జట్టులో జడేజా, సామ్ కరణ్ చేరారు. రాథోర్ అసిస్టెంట్ కోచ్ తో పాటు, షేన్ బాండ్ బౌలింగ్ కోచ్‌గా కొనసాగుతారని ఫ్రాంచైజీ ప్రకటించింది. ట్రెవర్ పెన్నీ, సిడ్ లాహిరి వరుసగా అసిస్టెంట్ కోచ్, పెర్ఫార్మెన్స్ కోచ్‌గా కొనసాగుతారని చెప్పుకొచ్చింది.

**రాజస్థాన్ రాయల్స్ (**

**రిటైన్:**

యశస్వి జైస్వాల్, షిమ్రోన్ హెట్మెయర్, వైభవ్ సూర్యవంశీ, లుహాన్ డ్రే ప్రిటోరియస్, శుభమ్ దూబే, డోనోవన్ ఫెరీరా (DC నుండి), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (CSK నుండి), సామ్ కుర్రాన్, రియాన్ పరాగ్, జోఫ్రా ఆర్చర్, టుడ్రే దేర్సాన్, సందీప్ దేర్సాన్ శర్మ, మఫాకా, యుధ్వీర్ సింగ్

**రిలీజ్:**

కునాల్ రాథోడ్, నితీష్ రాణా (డీసీకి), సంజు శాంసన్ (CSKకి), వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, ఫజల్‌హాక్ ఫరూఖీ, అశోక్ శర్మ, కుమార్ కార్తికేయ, ఆకాష్ మధ్వల్

# 20 ఓవర్లు.. 27 పరుగులు.. 8 వికెట్లు: సర్వీసెస్ స్పిన్నర్ అమిత్ శుక్లా సంచలన బౌలింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** రంజీ ట్రోఫీలో అద్భుత గణాంకాలు చోటు చేసుకున్నాయి. సర్వీసెస్ స్పిన్నర్ అమిత్ శుక్లా సంచలన బౌలింగ్ తో హర్యానా బ్యాటర్లకు పీడకలగా మారాడు. ఏకంగా 8 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. లాహ్లిలోని చౌదరి బన్సీ లాల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం (నవంబర్ 16) తొలి రోజు ఆటలో భాగంగా 5 వికెట్లు పడగొట్టిన అమిత్ శుక్లా.. సోమవారం (నవంబర్ 17) మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఓవరాల్ గా 8 వికెట్లు తీసుకొని హర్యానా జట్టును తొలి ఇన్నింగ్స్ లో కేవలం 111 పరుగులకే కుప్పకూలేలా చేశాడు. ఓవరాల్ గా తొలి ఇన్నింగ్స్ లో 20 ఓవర్లు బౌలింగ్ చేసిన శు క్లా.. 8 మెయిడిన్ ఓవర్లతో 27 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టాడు. శు క్లా స్పిన్ ధాటికి హర్యానా వద్ద సమాధానమే లేకుండా పోయింది. యువరాజ్ సింగ్, మయాంక్ శాండిల్య, అంకిత్ కుమార్, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్ లను తొలి రోజు ఔట్ చేయడంతో 20 పరుగులకే హర్యానా సగం జట్టును కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రెండో రోజు ఆటలో భాగంగా కెప్టెన్ పార్థ్ వాట్స్, కపిల్ హుడా, కంబోజ్ వికెట్లను తీసుకున్నాడు. హర్యానా బౌలర్లకు చుక్కలు చూపించిన ఈ యువ బౌలర్ కెరీర్ లో బెస్ట్ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. మహారాష్ట్రతో జరిగిన గత సీజన్ రంజీలో 65 పరుగులకు ఏడు వికెట్లు తీసుకున్న శుక్లా తన బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ ను అధిగమించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ తొలి ఇన్నింగ్స్ లో 205 పరుగులకు ఆలౌట్ అయింది. నకుల్ 41 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆ అనంతరం శుక్లా బౌలింగ్ తో హర్యానా తొలి ఇన్నింగ్స్ లో 111 పరుగులకే ఆలౌట్ అయింది. శుక్లా 8 వికెట్లు తీసుకొని హర్యానాకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. అంకిత్ కుమార్ 32 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న హర్యానా 4 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసి 195 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

# నాలుగో స్థానానికి పడిపోయిన టీమిండియా.. WTC లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ ఇదే!





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 లో భాగంగా లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ లో ఇండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఓటమి తర్వాత మూడో స్థానంలో ఉన్న టీమిండియా (54.17) ఒక స్థానం దిగజారి నాలుగో ర్యాంక్ తో సరిపెట్టుకుంది. మరోవైపు సౌతాఫ్రికా రెండో స్థానానికి ఎగబాకింది. తొలి టెస్టుకు ముందు నాలుగో స్థానంలో ఉన్న సఫారీలు టీమిండియాపై విజయంతో 66.67 పాయింట్ల శాతంతో టాప్-2కు దూసుకెళ్లారు. ఒకవేళ ఇండియా చివరి టెస్టులో కూడా ఓడిపోతే పాకిస్థాన్ కంటే కిందకు వచ్చి ఐదో ర్యాంక్ లో ఉంటుంది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భాగంగా ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకొని మూడో స్థానంలో నిలిచిన టీమిండియా.. ఆ తర్వాత వెస్టిండీస్ పై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి మూడో స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. విండీస్ పై రెండో టెస్టులో విజయం తర్వాత పాయింట్ల శాతం (%ూజు%) 55.56 నుండి 61.90కి పెరిగింది. పాయింట్ల శాతాన్ని పెంచుకోగలిగినప్పటికీ టాప్-2 లోకి రాలేకపోయింది. అయితే సౌతాఫ్రికాపై తొలి టెస్ట్ ఓటమితో నాలుగో ర్యాంక్ కు పడిపోయింది. గౌహతి వేదికగా జరగనున్న రెండో టెస్టులో విజయం సాధిస్తే సౌతాఫ్రికా నాలుగు.. ఇండియా మూడో స్థానానికి వస్తుంది. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా జూలై నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత అగ్రస్థానంలో కొనసాగుతుంది. సౌతాఫ్రికా, శ్రీలంక వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఇండియా నాలుగో స్థానంలో కొనసాగుతోంది. పాకిస్థాన్ ఐదు, ఇంగ్లాండ్ ఆరు, బంగ్లాదేశ్ ఏడో స్థానంలో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో 5 టెస్టు మ్యాచ్ లాడిన విండీస్ జట్టు ఐదు మ్యాచ్ ల్లోనూ ఘోరంగా ఓడిపోయింది. ఇండియా ఇప్పటివరకు డబ్ల్యూటీసిలో 8 టెస్ట్ మ్యాచ్ లాడింది. వీటిలో నాలుగు గెలిచి మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 54.17 పాయింట్లతో నాలుగో స్థానంలో స్థానంలో ఉంది.



వారణాసిలో జరిగిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో ప్రియాంక చోప్రా ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టింది

# అక్కడ రామాయణ.. ఇక్కడ వారణాసి.. ఏం జరుగుతుందో?



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు మైథలాజికల్ జోనర్ లో సినిమాలు రూపొందుతుంటాయి. ఇప్పటికే వివిధ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇప్పుడు మరిన్ని చిత్రాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఆయా మూవీల షూటింగ్స్ శరవేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది థియేటర్స్ లోకి వచ్చి సందడి చేయనున్నాయి.ఆ సినిమాల్లో రెండు రామాయణ, వారణాసి. ఇతిహాసం రామాయణం ఆధారంగా ప్రతిష్టాత్మకంగా రామాయణ మూవీ నార్త్ లో రూపొందుతోంది. రెండు భాగాల్లో రిలీజ్ కానుంది. అదే సమయంలో సౌత్ లో వారణాసి సినిమా తెరకెక్కుతోంది. ఆ మూవీలో మైథాలజీతోపాటు టైమ్ ట్రావెల్, సైన్స్ ఫిక్స్ టచెస్ కూడా ఉన్నాయని వినికిడి.ఏదేమైనా రామాయణ, వారణాసి.. రెండు భారీ బడ్జెట్ తో రూపొందుతున్న చిత్రాలే.. పాన్ ఇండియా సినిమాలే.. ఇప్పుడు రెండూ షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. అయితే రెండింటిపై కూడా ఆడియన్స్ లో ఓ రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. రీసెంట్ గా రిలీజ్ అయిన గ్లింప్సెస్ తో సినీ ప్రియులు, అభిమానులు హెూప్స్ పెట్టుకున్నారు.అదే సమయంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక కంపేరిజన్లు ఉంటాయని అనేక మంది నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే రామాయణంలోని కొంత అంశాన్ని మన రాజమౌళి వారణాసి మూవీకి గాను తీసుకున్నట్లు ఇప్పటికే గ్లింప్స్ అండ్ రాజమౌళి కామెంట్స్ ద్వారా క్లారిటీ వచ్చేసింది.దీంతో పోలికలు వస్తాయని, ఇది మేకర్స్ కు సవాల్ లాంటిదని అభిప్రాయపడుతున్నారు. అయితే రామాయణ, వారణాసి డైరెక్టర్లు నితీష్ తివారీ, రాజమౌళి.. ఇద్దరూ మంచి టాలెంట్ ఉన్న దర్శకులే. రామాయణ మూవీతో విజువల్ వండర్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఆడియన్స్ కు మంచి ఎక్సపీరియన్స్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రాజమౌళి గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పద్ధతి.. ఒక ప్లానింగ్.. ఒక విజన్ అనే స్టేట్మెంట్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. ఇప్పటికే బాహుబలి సిరీస్ చిత్రాలతోపాటు ఆర్ ఆర్ ఆర్ తో వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులను అలరించారు. ఇప్పుడు వారణాసి మూవీతో రాజమౌళి ప్రేక్షకులను నిరాశపరచడనే నమ్మకం అందరికీ ఉంది. కాబట్టి అటు రామాయణ.. ఇటు వారణాసి సినిమాలు రిలీజ్ అయ్యాక ఏం జరుగుతుందో వేచి చూడాలి.



బిగ్ బాస్ తెలుగు స్టార్ మరియు ఫ్యాషన్ ఐకాన్‌గా దివి వద్యా మెరిసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com